RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 193, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 15- అక్టోబర్ - 2025 , వెల రూ.5/-

## మంత్రుల మధ్య విభేదాలు..
## స్పందించిన మంత్రి ఉత్తమ్

- ఇరిగేషన్ శాఖ లో అవినీతి ఆరోపణలు అవాస్తవమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం
- విబేధాలు లేవని క్లారిటీ
- నీటి వాటాల్లో తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్న మంత్రి ఉత్తమ్
- కాళేశ్వరం పేరుతో మిగతా ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదని ఫైర్




నల్గొండ, : ఇరిగేషన్ శాఖ లో అవినీతి ఆరోపణలు అవాస్తవమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తన శాఖ, తన జిల్లా అభివృద్ధి పనులపై తాను ఫోకస్ పెట్టానని వ్యాఖ్యానించారు. మంత్రుల మధ్య సమన్వయం ఉందని.. విబేధాలు లేవని క్లారిటీ ఇచ్చారు మంగళవారం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. తన శాఖలో బదిలీలు నిబంధనల ప్రకారం జరిగాయని.... ప్రాసెస్ అంతా తానే దగ్గరుండి చూశానని చెప్పుకొచ్చారు. నీటి వాటాల్లో తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని ఉద్ఘాటించారు. కర్ణాటకలో కాంగ్రెస్, మహారాష్ట్రాలో బీజేపీ, ఏపీలో టీడీపీ ఉన్నా తమ హక్కులను వదులుకోబోమని స్పష్టం చేశారు. బనకచర్ల, ఆల్మట్టిపై తాము నిబంధనల ప్రకారం ఫైట్ చేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరిలో నీటి వాటాల కోసం తమ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే తాము మహారాష్ట్ర వెళ్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కేసీఆర్ పదేళ్లలో చేసింది ఏమీలేదని ఆక్షేపించారు. కాళేశ్వరం పేరుతో మిగతా ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా... భారతదేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పంటలు పండాయని నొక్కిచెప్పారు. ధాన్యం కొనుగోలు కోసం రూ.25 వేల కోట్లు రైతులకు కేటాయిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## బీహార్ కూటమిలో ముదిరిన సంక్షోభం..
### సీట్ల పంపకాలపై కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య ప్రతిష్టంభన




- 61 సీట్లు కావాలని పట్టుబడుతున్న కాంగ్రెస్
- పట్టువిడుపులకు ససేమిరా అంటున్న తేజస్వి యాదవ్
- ఢిల్లీలో ఇరు పార్టీల నేతల మధ్య విఫలమైన చర్చలు

ఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్, రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) కూటమిలో సీట్ల పంపకాల వివాదం తారస్థాయికి చేరింది. ఇరు పార్టీలు తమ పట్టు వీడకపోవడంతో చర్చలు పూర్తిగా స్తంభించాయి. ఈ పరిణామాల మధ్య ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు: షర్మిల




- విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
- ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ఉద్యోగులు సమ్మెకు దిగారని షర్మిల విమర్శ
- జేఏసీ నేతలను వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్
- 27 వేల మంది కాంట్రాక్టు సిబ్బందిని విలీనం చేయాలని ప్రభుత్వానికి సూచన

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఉద్యోగులు మంగళవారం నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి సరికాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా




## హంగు ఆర్భాటం లేకుండా నామినేషన్ వేయనున్న మాగంటి సునీత

- ★ నేడు నామినేషన్ దాఖలు చేయనున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత
- ★ ఆర్భాటాలు లేకుండా కేవలం నలుగురితోనే నామినేషన్ కార్యక్రమం
- ★ ఈ నెల 19న భారీ ర్యాలీకి గులాబీ శ్రేణుల సన్నాహాలు




## రాష్ట్రంలో మళ్లీ వర్షాలు.. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు అలర్ట్

హైదరాబాద్: తెలంగాణలో మళ్లీ వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో

## ఇది దళితుల సమస్య..
### ఐపీఎస్ పూరన్ కుమార్ మృతిపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు




ఆత్మహత్య చేసుకున్న ఐపీఎస్ పూరన్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్ గాంధీ ప్రణాళికాబద్ధంగా ఆయన కెరీర్‌ను దెబ్బతీశారని విమర్శ

## సీఎం పదవిపై సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు..
### కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు




సీఎం పదవిపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య భిన్నాభిప్రాయాలు

ఎమ్మెల్యేల మద్దతు లేనిదే ఎవరూ సీఎం కాలేరని స్పష్టం చేసిన సిద్ధరామయ్య


# స్మృతి

కీ||శే|| ఆదిత్య అభిరామ్ గారు

తేది: 05-10 -2025 రోజున స్వర్గస్తులైనారు.

తేది: 15-10-2025 బుధవారం

మ || 12.30 గం ||కు జరపబడును

కావున బంధుమిత్రులకు

మరియు శ్రేయోభిలాషులకు

తెలియజేయడమైనది.



కీ||శే|| ఆదిత్య అభిరామ్

సీనియర్ రిపోర్టర్

నేటిమనదేశమ్ తెలుగు డైలీ.

జననం : 05-10-1979 , మరణం: 05-10-2025

ఇట్లు

కుటుంబ సభ్యులు మరియు బంధు మిత్రులు

విలేఖరులు, స్టైలైన్ , నేటిమనదేశమ్ దినపత్రికల మేనేజ్ మెంట్

H.NO 1-32-221 గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ కనాజిగుడా

మిల్ట్రీ డైరీ ఫార్మ్ రోడ్ అల్వాల్ Pincode 500015

Ph.NO : 8686000061

# బీహార్ ఎన్నికలు...

## 71 మందితో తొలి జాబితా ప్రకటించిన బీజేపీ...

# బరిలో డిప్యూటీ సీఎంలు

ఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు-2025 సమీపిస్తున్న వేళ బీజేపీ ప్రచారంలో వేగం పెంచింది. ఎన్డీఏ కూటమిలో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చిన వెంటనే, మంగళవారం 71 మంది అభ్యర్థులతో కూడిన తమ తొలి జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో పలువురు ప్రముఖులకు, కీలక నేతలకు చోటు కల్పించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రులుగా ఉన్న ఇద్దరు నేతలను బీజేపీ మళ్లీ ఎన్నికల బరిలోకి దింపింది. ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ముంగేర్ జిల్లాలోని తారాపూర్ నుంచి, మరో ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్ నుంచి పోటీ చేయనున్నారు. వీరితో పాటు ఇద్దరు మాజీ ఉప ముఖ్యమంత్రులు తార్కిషోర్ ప్రసాద్‌కు కతిహార్ నుంచి, రేణు దేవికి పశ్చిమ చంపారన్ జిల్లాలోని బెట్టియా నుంచి టికెట్లు కేటాయించారు. ఈ జాబితాలో ఇద్దరు మాజీ ఎంపీలకు కూడా అవకాశం కల్పించడం గమనార్హం. రామ్ కృపాల్ యాదవ్‌ను పాట్నా జిల్లాలోని దానాపూర్ నుంచి, సునీల్ కుమార్ పింటూను సీతామర్హి నుంచి అభ్యర్థులుగా ప్రకటించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ సీట్ల పంపకాల్లో భాగంగా సీతామర్హి స్థానం జేడీయూకు వెళ్లడంతో పింటూ పోటీ చేయలేకపోయారు. అలాగే, అంతర్జాతీయ షూటర్, సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన శ్రేయసి సింగ్‌కు జమూయి స్థానం నుంచి మరోసారి అవకాశం ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన సిద్ధార్థ సౌరవ్‌కు బిక్రమ్ నియోజకవర్గ టికెట్ కేటాయించారు. గతంలో నితీశ్ కుమార్ ప్రభుత్వం విశ్వాస పరీక్షను ఎదుర్కొన్నప్పుడు, ప్రభుత్వాన్ని కాపాడటంలో సౌరవ్ కీలక పాత్ర పోషించారు. ఆయనకు టికెట్ ఇవ్వడం ద్వారా పార్టీ విధేయతకు పట్టం కట్టినట్లు స్పష్టమవుతోంది. ఇక ఇతర ముఖ్య నేతలలో ఆరోగ్య శాఖ మంత్రి మంగళ్ పాండే సివాన్ నుంచి, పరిశ్రమల శాఖ మంత్రి నితీశ్ మిశ్రా ఝంఝార్‌పూర్ నుంచి పోటీ చేయనున్నారు. అనుభవజ్ఞులైన నేతలతో పాటు కొత్త ముఖాలకు కూడా ఈ జాబితాలో ప్రాధాన్యం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మిగిలిన అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను త్వరలోనే విడుదల చేసే అవకాశం ఉంది.

# ఇది దళితుల సమస్య..

## ఐపీఎస్ పూరన్ కుమార్ మృతిపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ:ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ మృతి వెనుక ప్రభుత్వ వివక్ష ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. హర్యానాలో పూరన్ కుమార్ నివాసానికి వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూరన్ కుమార్ మరణం కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషయం కాదని, ఇది దళితుల సమస్య అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఆయనపై ప్రణాళికాబద్ధంగా వివక్ష చూపిందని, ఆయన మనోధైర్యాన్ని దెబ్బతీసి కెరీర్‌ను నాశనం చేసిందని రాహుల్ ఆరోపించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, నిష్పక్షపాత విచారణ జరిపించడంలో సీఎం సైనీ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. చనిపోయిన తర్వాత కూడా తన భర్తకు సరైన గౌరవం దక్కలేదని పూరన్ కుమార్ భార్య తనతో చెప్పినట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఈ నెల 7న తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగుతోంది.

## సీఎం పదవిపై సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు..

# కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు

ఢిల్లీ: కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూరుస్తూ, సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం అధిష్ఠానం అభిప్రాయం ఉంటే సరిపోదని, అత్యధిక ఎమ్మెల్యేల మద్దతు లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరని ఆయన సోమవారం స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సిద్ధరామయ్య స్పందన ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల ఓ ప్రాంతీయ చానల్‌తో మాట్లాడిన డీకే శివకుమార్, సీఎం ఎంపికకు అధిష్ఠానం అభిప్రాయం ఒక్కటే సరిపోతుందని, ఎమ్మెల్యేల మద్దతు అవసరం లేదన్నట్లుగా వ్యాఖ్యానించారు. దీనిపై విలేకరులు ప్రశ్నించగా సిద్ధరామయ్య బదులిస్తూ "ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరు. మెజారిటీ మద్దతు తప్పనిసరి. అయితే, అధిష్ఠానం ఆశీస్సులు కూడా కచ్చితంగా ఉండాలి. రెండూ ముఖ్యమే" అని తేల్చిచెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం నవంబర్ నాటికి రెండున్నరేళ్ల పదవీకాలం పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగవచ్చని చెబుతూ, దీనిని కొందరు పార్టీ నేతలు 'నవంబర్ విప్లవం'గా అభివర్ణిస్తూ ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం అత్యధిక కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు సిద్ధరామయ్యకే ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని కాదని అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకోదని ఆయన వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తన కేబినెట్ సహచరులతో కలిసి ఏర్పాటు చేసిన విందు భేటీకి రాజకీయ ప్రాధాన్యం లేదని సిద్ధరామయ్య కొట్టిపారేశారు. "ఆ విందు భోజనానికి, కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు ఎలాంటి సంబంధం లేదు. నేను తరచుగా ఇలాంటి విందులు ఏర్పాటు చేస్తుంటాను. అదొక సాధారణ సమావేశం మాత్రమే" అని ఆయన వివరించారు.

## హంగు ఆర్భాటం లేకుండా నామినేషన్ వేయనున్న మాగంటి సునీత



హైదరాబాద్: జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికల రాజకీయం వేడెక్కింది. నామినేషన్ల పర్వం ఊపందుకోవడంతో ప్రధాన పార్టీలు తమ వ్యూహాలకు పదునుపెడుతున్నాయి. ఈ క్రమంలో, సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా బరిలోకి దిగిన బీఆర్ఎస్ పార్టీ.. వినూత్న ప్రణాళికతో ముందుకు వెళుతోంది. తమ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్‌ను ఎలాంటి ఆర్భాటం లేకుండా, అత్యంత నిరాడంబరంగా దాఖలు చేయాలని నిర్ణయించింది. నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్యలో మాగంటి సునీత తన నామినేషన్‌ను సమర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి కేవలం నలుగురు ముఖ్య నేతలతో కలిసి వెళ్లాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, నామినేషన్ నిరాడంబరంగా పూర్తి చేసి, ఆ తర్వాత ప్రచారాన్ని హోరెత్తించాలని బీఆర్ఎస్ ప్రణాళిక రచించింది. ఇందులో భాగంగా ఈ నెల 19న నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది.ఈ ఉపఎన్నికను బీఆర్ఎస్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గెలుపు బాధ్యతలను భుజాన వేసుకున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు ముఖ్య నేతలు ఇకపై జూబ్లీహిల్స్‌లోనే మకాం వేసి ప్రచారాన్ని పర్యవేక్షించనున్నారు. దివంగత నేత మాగంటి గోపీనాథ్‌కు నియోజకవర్గ ప్రజలు ఇచ్చే నిజమైన నివాళి సునీత గెలుపేనని పార్టీ నేతలు ప్రచారంలో పేర్కొంటున్నారు. ఇప్పటికే సమీక్షలు, సమావేశాలతో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను కార్యోన్ముఖులను చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా గెలుపు కోసం తమదైన శైలిలో వ్యూహరచన చేస్తున్నాయి. సోమవారం ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 21 వరకు కొనసాగనుంది. తొలిరోజే 10 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 22న నామినేషన్ల పరిశీలన, 24న ఉపసంహరణకు గడువు ఉంటుంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, 14న ఫలితాలు వెలువడనున్నాయి.

## విశాఖలో గూగుల్ ఏఐ సెంటర్...

## సుందర్ పిచాయ్ పోస్టుకు బదులిచ్చిన ప్రధాని మోదీ



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో టెక్ దిగ్గజం గూగుల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది 'వికసిత భారత్' నిర్మాణ దార్శనికతకు అనుగుణంగా ఉందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో చేసిన పోస్టుకు ప్రధాని మోదీ ఈ ప్రాజెక్టుపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో చేసిన పోస్టుకు ప్రధాని మోదీ మంగళవారం బదులిచ్చారు. "చైతన్యవంతమైన నగరం విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా ఉంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. గిగావాట్-స్థాయి డేటా సెంటర్ మౌలిక సదుపాయాలతో కూడిన ఈ భారీ పెట్టుబడి, సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో శక్తివంతమైన చోదకశక్తిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది 'అందరికీ ఏఐ'ని అందిస్తుందని, పౌరులకు అత్యాధునిక సాధనాలను అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. తద్వారా మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతమై, ప్రపంచ టెక్నాలజీ లీడర్‌గా భారత్ స్థానం సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ అన్నారు. అంతకుముందు, ప్రధాని మోదీతో మాట్లాడటం గొప్ప అనుభూతినిచ్చిందని సుందర్ పిచాయ్ తెలిపారు. "విశాఖపట్నంలో గూగుల్ మొట్టమొదటి ఏఐ హబ్ ఏర్పాటు ప్రణాళికలను ఆయనతో పంచుకున్నాం. ఇది ఒక చరిత్రాత్మక అభివృద్ధి" అని పిచాయ్ పేర్కొన్నారు. ఈ హబ్‌లో గిగావాట్-స్థాయి కంప్యూట్ సామర్థ్యం, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన మౌలిక సదుపాయాలు ఉంటాయని ఆయన వివరించారు. దీని ద్వారా తమ అత్యాధునిక టెక్నాలజీని భారతీయ సంస్థలకు, వినియోగదారులకు అందించి, దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం గూగుల్ రాబోయే ఐదేళ్లలో (2026-2030) సుమారు 15 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనుంది. భారత్‌లో గూగుల్ పెడుతున్న అతిపెద్ద పెట్టుబడి ఇదే కావడం విశేషం. అదానీకానెక్స్, ఎయిర్‌టెల్ వంటి ప్రముఖ భాగస్వాములతో కలిసి ఈ డేటా సెంటర్ క్యాంపస్‌ను నిర్మించనున్నారు. ఢిల్లీలో జరిగిన 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. విశాఖలో ఏర్పాటు చేయబోయే ఈ ఏఐ హబ్, భారతదేశ డిజిటల్ భవిష్యత్తులో ఒక మైలురాయి లాంటిదని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ అన్నారు.

## బీహార్ కూటమిలో ముదిరిన సంక్షోభం..

## సీట్ల పంపకాలపై కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య ప్రతిష్ఠంభన

మొదటి పేజీ తరువాయి

ఈ పరిణామాల మధ్య ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కొందరు అభ్యర్థులకు పార్టీ గుర్తులు పంపిణీ చేసి, అర్ధరాత్రి వాటిని వెనక్కి తీసుకోవడం తీవ్ర గందరగోళానికి దారితీసింది. సీట్ల సర్దుబాటుపై ఢిల్లీలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేతల మధ్య జరిగిన కీలక సమావేశం ఎలాంటి పరిష్కారం లేకుండానే ముగిసింది. ఈ పరిస్థితుల్లో కూటమితో ముందుకు వెళ్లలేమని తేజస్వి కాంగ్రెస్ నేతలకు స్పష్టం చేసినట్లు సమాచారం. తమకు 61 నుంచి 63 స్థానాలు కేటాయించాలని, ముఖ్యంగా కహల్‌గావ్, నర్కటియాగంజ్, వసాలీగంజ్ వంటి కీలక స్థానాలను వదులుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ తేల్చిచెప్పింది. కాంగ్రెస్ కోరినన్ని సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ అంగీకరించినా, ఆ నిర్దిష్ట నియోజకవర్గాలను వదులుకోవడానికి ససేమిరా అంటోంది. ఈ నేపథ్యంలోనే 'గట్టిగా బేరసారాలు చేయండి' అని రాహుల్ గాంధీ తమ పార్టీ నేతలకు సూచించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ చర్చల అనంతరం తేజస్వి యాదవ్.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేదా రాహుల్ గాంధీతో భేటీ కాకుండానే పట్నాకు తిరుగుపయనం కావడం వివాదాన్ని మరింత తీవ్రం చేసింది. ఆయన పాట్నాకు చేరుకున్న వెంటనే, అప్పటికే సింబల్స్ అందుకున్న ఆర్జేడీ అభ్యర్థులను అర్ధరాత్రి వెనక్కి పిలిపించి వాటిని తిరిగి తీసుకోవడం కలకలం రేపింది. ఆర్జేడీ ఏకపక్ష వైఖరిపై కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు, కూటమిలోని వికాశ్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అధినేత ముఖేశ్ సహానీ తీరు కూడా తలనొప్పిగా మారింది. ఆయన నమ్మదగిన వ్యక్తి కాదని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. ఇప్పటికే తమకు చెందిన 10 స్థానాల్లో సహానీ తమ అభ్యర్థులకు సింబల్స్ ఇచ్చి గందరగోళం సృష్టిస్తున్నారని తేజస్వి యాదవ్ ఆరోపించారు. ఈ వివాదంలో జోక్యం చేసుకోవాలని బీహార్ కాంగ్రెస్ నేతలు ఖర్గేను కోరగా, మంగళవారంలోగా తేజస్వి యాదవ్‌తో నేరుగా చర్చించి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. కాగా, 2020 ఎన్నికల్లో కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీ చేసి 19 గెలుపొందగా, 75 సీట్లతో ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## రాష్ట్రంలో మళ్లీ వర్షాలు..

## హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు అలర్ట్

హైదరాబాద్: తెలంగాణలో మళ్లీ వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో (అక్టోబర్ 14) ఈదురు గాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ శాఖ సూచనలతో పాటు, కచ్చితమైన అంచనాలకు పేరుగాంచిన 'తెలంగాణ వెదర్‌మ్యాన్' కూడా రాష్ట్రంలో వర్షాలపై కీలక అంచనా వేశారు. హైదరాబాద్ నగరంలో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు అక్కడక్కడా తీవ్రమైన ఉరుములతో కూడిన జల్లులు పడతాయని పేర్కొన్నారు. అలాగే, మధ్య, దక్షిణ తెలంగాణ జిల్లాలైన నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జనగామ, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కూడా ఇదే తరహాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. మరోవైపు, హైదరాబాద్‌లో ఈ వర్షాలు శుక్రవారం (అక్టోబర్ 17) వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన నివేదికలో పేర్కొంది. ఈ వర్షాల కారణంగా నగరంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. సోమవారం భద్రాద్రి కొత్తగూడెంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా 24.8 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా, హైదరాబాద్‌లోని తిరుమలగిరిలో 28.5 డిగ్రీలుగా నమోదైంది. వర్ష సూచన నేపథ్యంలో నగరవాసులు తమ ప్రయాణాలను తదనుగుణంగా ప్లాన్ చేసుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై

## కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు: షర్మిల

మొదటి పేజీ తరువాయి

మొండి వైఖరి సరికాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం తన పట్టువిడుపులు ప్రదర్శించి, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ని తక్షణమే చర్చలకు ఆహ్వానించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఉద్యోగుల ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం అత్యంత దారుణం. ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం" అని అన్నారు. ఇప్పటికే 58 సార్లు చర్చలు జరిపినా సమస్యను పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ, 63 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వమే పరోక్షంగా సమ్మె వైపు నెడుతోందని ఆమె ఆరోపించారు. ఉద్యోగులు చెబుతున్న 29 డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వాటిని తక్షణమే అమలు చేయాలని షర్మిల ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా, 25 ఏళ్లుగా పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సంస్థలో విలీనం చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులతో సహా అపరిమిత వైద్య విధానాన్ని అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, 7500 మంది జూనియర్ లైన్‌మన్‌లకు పాత సర్వీసు నిబంధనలు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని సూచించారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 4 డీఏ/డీఆర్‌లను వెంటనే విడుదల చేయడంతో పాటు, విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. విద్యుత్ జేఏసీ చేస్తున్న ఈ ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## లిక్కర్ స్కాంలో కీలక మలుపు

## ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, ఆఫీసులపై సిట్ దాడులు

అమరావతి: ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి లక్ష్యంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దూకుడు పెంచింది. మంగళవారం ఉదయం హైదరాబాద్, తిరుపతి, బెంగళూరులోని ఆయన నివాసాలు, కార్యాలయాలపై నాలుగు సిట్ బృందాలు ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నివాసంలో మిథున్ రెడ్డిని అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో సుమారు రూ. 3,200 కోట్లకు పైగా అవినీతి జరిగిందని సిట్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ కుంభకోణంలో మిథున్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అధికారులు కీలక పత్రాలు, ఆర్థిక లావాదేవీల రికార్డులు, ఎలక్ట్రానిక్ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డిని జూలైలో అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు తరలించగా, ఆ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు విచారణలో భాగంగా గతంలోనూ విచారించారు. సిట్ దాఖలు చేసిన 300 పేజీల చార్జ్‌షీట్‌లో మిథున్ రెడ్డిని నాలుగో నిందితుడిగా (ఏ-4) చేర్చారు. మరోవైపు, ఈ దాడులను వైసీపీ తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని, చంద్రబాబు ప్రభుత్వం ప్రతిపక్ష నేతలను వేధిస్తోందని ఆ పార్టీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, అంబటి రాంబాబు తదితరులు ఆరోపించారు. మిథున్ రెడ్డి తన ఆస్తులన్నింటినీ ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారని, ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని వారు స్పష్టం చేశారు. తాము న్యాయస్థానాల్లో పోరాడి నిజం నిరూపిస్తామని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మిథున్ రెడ్డి ఇటీవల కేంద్ర హోంమంత్రికి లేఖ రాయడం, అమెరికా పర్యటనకు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేయడం వంటి పరిణామాల నడుమ ఈ సోదాలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పల్లె పండగ 2.0తో

# గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవంతమయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

## టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక చారిత్రక రోజు: మంత్రి లోకేశ్

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. టెక్ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిణామం రాష్ట్ర భవిష్యత్తుకే కాకుండా, దేశ డిజిటల్ ప్రగతికి కూడా అత్యంత కీలకమని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. టెక్ ప్రపంచంలో ఏపీకి ఇది ఒక చారిత్రక రోజని అభివర్ణించారు. ఇక, ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "డేటా సెంటర్లు దేశానికి కొత్త రిఫైనరీల వంటివి. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు ఏపీకి రానున్నాయి" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ రాకతో ఏపీ గ్లోబల్ టెక్ మ్యాప్‌పై తన స్థానాన్ని పదిలం చేసుకుంటుందని, డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో కొత్త అధ్యాయం మొదలైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రియల్ టైమ్ గవర్నెన్స్ వంటి సేవలకు గూగుల్ మరింత సహకారం అందించాలని కోరారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, గూగుల్ నిర్ణయం దేశంలోని ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు తీసుకువస్తుందన్నారు. "టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు దేశ ప్రగతికి కీలకం. కేంద్రం తీసుకొచ్చిన డేటా సెంటర్ పాలసీ వల్లే ఇలాంటివి సాధ్యమవుతున్నాయి" అని వివరించారు. ఈ డేటా సెంటర్‌తో పాటు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా విశాఖ నగరం దక్షిణాసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో అనుసంధానమవుతుందని తెలిపారు. మయన్మార్ మీదుగా ఈశాన్య రాష్ట్రాలకు కూడా కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు గూగుల్ సహకరించాలని ఆయన కోరారు. ఏఐ వల్ల ఉద్యోగాలపై నెలకొన్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా టెక్ నిపుణులకు మరిన్ని అవకాశాలు వస్తాయని కేంద్రమంత్రి భరోసా ఇచ్చారు. మొత్తంగా, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో కీలక ముందడుగుగా నిలుస్తోంది.

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్..

## ప్రధాని మోదీ, లోకేశ్‌లకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

మొదటి పేజీ తరువాయి

"ప్రతి కుటుంబానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని చేరువ చేయడంతో పాటు, 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే మా లక్ష్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌తో పాటు సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తుండటం ఒక గొప్ప పరిణామమని అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు వంటి దార్శనికత ఉన్న నేతల వల్లే ఇలాంటి ప్రాజెక్టులు సాధ్యమవుతాయని ఆమె ప్రశంసించారు. "కేంద్రంలో, ఏపీలో ప్రగతిశీల విధానాలు, నిర్ణయాల్లో వేగం ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పటికే ఏపీలో అనేక సేవలు డిజిటల్ రూపంలో ప్రజలకు అందుతున్నాయి, కాబట్టి ఈ డేటా సెంటర్‌కు ఏపీ సరైన ప్రదేశం" అని ఆమె అభిప్రాయపడ్డారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి రాష్ట్రాల మధ్య ఇలాంటి ఆరోగ్యకరమైన పోటీ ఎంతో అవసరమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు..

# బీఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఫైర్



వరంగల్, : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల నేతలు కలిసి స్థానిక ఎన్నికలని అడ్డుకున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్‌కి కట్టుబడి 42శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని.. తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిపి ఆమోదించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తూర్పు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ నిధులు అందించామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం రూ.200 కోట్ల నిధులను తమ ప్రభుత్వం కేటాయించిందని ప్రకటించారు మంత్రి కొండా సురేఖ. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకి భూమి పూజ చేస్తామని వివరించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు అందించామని స్పష్టం చేశారు. త్వరలోనే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం చేస్తామని వెల్లడించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేశామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్ ఎన్నికల హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

- ★ ఎన్నికల హామీని నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ★ కాకినాడ సెజ్ రైతులకు 2,180 ఎకరాల భూములు వెనక్కి
- ★ భూముల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్ డ్యూటీ, ఫీజులు రద్దు
- ★ సీఎం చంద్రబాబు ఆమోదంతో రెవెన్యూ శాఖ కీలక ఉత్తర్వులు
- ★ తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల్లో 1,551 మంది రైతులకు లబ్ధి
- ★ సీఎం చంద్రబాబుకు, మంత్రి అనగానికి పవన్ కృతజ్ఞతలు



అమరావతి: జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ, రైతుల పక్షాన నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సెజ్ కోసం సేకరించిన 2,180 ఎకరాల భూమిని తిరిగి రైతులకే అప్పగించాలని ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పిఠాపురం నుంచి పోటీ చేసిన పవన్ కల్యాణ్, కాకినాడ సెజ్ రైతుల సమస్యను పరిష్కరిస్తానని బలంగా హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జీవో జారీ చేసినా, క్షేత్రస్థాయిలో భూములు రైతులకు రిజిస్ట్రేషన్ కాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పవన్ దృష్టికి తీసుకువచ్చారు. పిల్లల చదువులు, పెళ్లిళ్ల వంటి అవసరాలకు కూడా భూమిని వాడుకోలేకపోతున్నామని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్, తాను అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆమోదంతో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ వ్యవహారంపై దృష్టి సారించారు. ఫలితంగా, కాకినాడ సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములను తిరిగి రైతులకు అప్పగించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు ఇచ్చారు. ఈ భూములను రైతుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసేందుకు ఎలాంటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు వసూలు చేయవద్దని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాలకు చెందిన సుమారు 1,551 మంది రైతులకు భారీ ఊరట లభించనుంది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, తన ఎన్నికల హామీ పట్ల సానుకూలంగా స్పందించి, రైతుల పక్షాన నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓ అధికారి నేను రహదారిని నన్ను కాపాడండి

### నాకోసం ప్రజలు టాక్స్‌లు కడుతున్నారు.

### గుంతలతో ప్రమాదకరంగా మారిన కోళ్లపడకల్-శంషాబాద్ ప్రధాన రహదారి







( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని కోళ్లపడకల్ నుండి శంషాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో గాంధీనగర్ తండా వద్ద గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారి గుంతలతో నిండిపోయింది.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా రాత్రి సమయంలో గుంతలు స్పష్టంగా కనిపించక పోవడం వల్ల పలువురు బైక్ సవారీలకు ప్రమాదాలు సంభవించాయి.ఈ విషయంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాకోసం ప్రజలు టాక్స్‌లు కడుతున్నారు, ఓ అధికారి నేను రహదారిని, నన్ను కాపాడండి సార్! రోజు ప్రయాణించే ప్రయాణికులు అన్ని విధాల అధికారులను వేడుకుంటున్నారు. స్పందించని మహేశ్వరం,అధికారులు మరియు ప్రభుత్వం,తక్షణమే చర్యలు తీసుకుని రహదారి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు

## అన్ని కాలనీల సమస్యలను పరిష్కారిస్తాం: కేఎల్ఆర్

### మాజీ కార్పొరేటర్ల పెత్తనంపై కిచ్చెన్న ఆగ్రహం

### సప్తగిరి కాలనీకి త్వరలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ



(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్14:):రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము బాలాపూర్ మండల కేంద్ర ంలో బడంగ్ పేట కార్పొరేషన్ లో మాజీ కార్పొరేటర్లు ఇంకా పెత్తనం చెలాయించటంపై మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో శ్రీ సప్తగిరి కాలనీ వాసులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, గుడికి దారి గురించి చర్చించారు. సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సహా ఇతర





అధికారులను కేఎల్ఆర్ కోరారు. ఏ సమస్యలు ఉన్నా... అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కాలనీవాసులకు కేఎల్ఆర్ సూచించారు. మాజీ కార్పొరేటర్ల పెత్తనం, వసూళ్లు చేస్తే పోలీసులు, అధికారులకు కంప్లైట్ చేయాలని లక్ష్మారెడ్డి చెప్పారు. త్వరలోనే సప్తగిరి కాలనీని సందర్శించి సమస్యలు తెలుసుకుంటానని కిచ్చెన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సప్తగిరి కాలనీ వాసులు సహా బడంగ్ పేట కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలంలో పేదవారికి హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని... నడికుడ శివ

### మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ



(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలో పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం విప్రో సంస్థ సహకారంతో హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు మహేశ్వరం నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విప్రో కంపెనీ ప్రోగ్రాం మేనేజర్ అర్చన ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో పేద ప్రజలకు వైద్య సదుపాయాలు అందించేందుకు విప్రో వంటి సంస్థలు ముందుకు రావడం సమాజానికి ఆదర్శమని అన్నారు.దీనికి ప్రోగ్రాం మేనేజర్ అర్చన సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే మండలంలోని ఎంపికైన గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లు నిర్వహించే ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.

## తుమ్మల యుగంధర్,
## రైతు బిడ్డ నుండి ప్రజా నాయకత్వం వైపు



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి అక్టోబర్ 14.: వైది బిడ్డ రాజకీయ వారసత్వం ప్రజా సమస్యల పట్ల సున్నిత దృష్టి ఇవే తుమ్మల యుగంధర్ ను ప్రత్యేకంగా నిలిపే అంశాలు తెలంగాణలో కొత్త తరహా నాయకత్వం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ఆయన క్రమంగా ప్రజల మనసులో స్థానం సంపాదిస్తున్నారు. చిన్ననాటి నేపథ్యం తుమ్మల యుగంధర్ ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు చిన్నప్పటి నుంచే పొలంలో శ్రమించే తండ్రిని చూసి పెరిగిన ఆయన రైతు కష్టాలు ఎంత క్లిష్టమైనవో అర్థం చేసుకున్నారు పంటలు నష్టపోవడం వర్షాలపై ఆధారపడే వ్యవసాయం అప్పుల బారిన పడే రైతు జీవితం. ఇవన్నీ ఆయన బాల్యంలోనే గాడమైన ముద్రవేశాయి. తండ్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభావం. ఆయన తండ్రి తుమ్మల నాగేశ్వరావు తెలంగాణలో సీనియర్ రాజకీయ నాయకుడిగా. మంత్రిగా విశేష సేవలందించారు ప్రజలతో మమేకమై వారి సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడిగా నాగేశ్వరరావు పేరు పొందారు అదే మార్గంలో నడవాలని యుగంధర్ సంకల్పించారు తండ్రి చూపిన నిజాయితీ క్రమశిక్షణ ప్రజలతో కలిసి పోవడం ఆయన రాజకీయ దృక్పథా నికి పునాది వేశాయి ప్రజాసేవలో అడుగులు యువ నాయకుడిగా తుమ్మల యుగంధర్ ప్రజలతో నిత్యం అనుబంధం కొనసాగిస్తున్నారు రైతుల సమస్యలు యువతకు ఉద్యోగ అవకాశాలు గ్రామీణ అభివృద్ధి విద్యా సదుపాయాలు మెరుగుదల. ఇవన్నీ ఆయన కృషి ప్రధాన అంశాలు సమావేశాలు




చర్చలు క్షేత్ర సాయి పర్యటనల ద్వారా ఆయన ప్రజా సమస్యలను సమగ్రంగా తెలుసుకొని ప్రతిగా పరిష్కార మార్గాలు సూచిస్తున్నారు ప్రత్యేక కథ యువతులు కొత్త ఆలోచనలు పెద్దల అనుభవం కలిపిన కలయకే యుగంధర్ నాయకత్వం ప్రత్యేకత సామాన్య ప్రజలతో కలిసి పోవడం అందరితో ఆత్మీయంగా మెలగడం ఆయనకు ప్రత్యేక గుర్తింపు నిచ్చాయి. భవిష్యత్తు ది శ రైతు బిడ్డగా మొదలైన ఆయన జీవన ప్రయాణం రాజకీయ వారసత్వంతో కలిసి పడి మరింత బలపడుతొంది. తెలంగాణ రాజకీయాల్లో తుమ్మల యుగంధర్ భవిష్యత్తులో ఒక ముఖ్యమైన పాత్ర పూజిస్తారని అనేకమంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## మెటల్ క్వారీ బాధితులపై దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నము

### అల్లూరి జిల్లా కలెక్టర్ దీనిపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను





కూనవరం: అక్టోబర్14: ( నేటి శుభోదయం ): రంపచోడవరం మండలం నరసాపురం బ్లాక్ మెటల్ క్వారీపై క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ మరియు రంపచోడవరం తాసిల్దార్ వారికి మెటల్ క్వారీ వల్ల నష్టపోతున్న బాధితులు తమ బాధలను వారికి జరుగుతున్న అన్యాయంపై మంగళవారం తెలియజేయడం జరిగింది. అయితే ఎంక్వయిరీ జరుగుతుందన్న విషయం తెలుసుకున్న మైనింగ్ మాఫియా ముందుగానే గ్రామంలోని కొంతమందికి మద్యం నాటు సారా తాపించి, ఫిర్యాదు చేసిన బాధితులపై దాడులు చేయించారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని బాధితులు పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా దాడులు చేస్తూ సెల్ ఫోన్లు లాక్కొని పగల కొట్టడం జరిగిందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మంగళవారం నాడు ప్రకటన ద్వారా తెలియజేశారు. అక్రమ మైనింగ్ మాఫియా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ఆదివాసి హక్కులను ఆదివాసీలే కాలరాస్తున్న విషయం ఆదివాసులకు తెలియడం లేదని, కొందరు రెచ్చగొట్టడం వల్ల లేక వాళ్ళు ఇచ్చేటటువంటి ముడుపులకు, తాగించే మద్యానికి బానిసలై ఊరు అభివృద్ధి కోసం ప్రశ్నించిన బాధ్యతలను క్వారీ వల్ల మాకు అన్యాయం జరుగుతుందని ఫిర్యాదు చేసిన రైతులపై అన్యాయంగా దాడి చేయడం ఆదివాసులు వాళ్ల చేతి వేళ్ళను వాళ్ళకంటిని పొడుచుకోవటమేనని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. క్వారీ నిబంధనల ప్రకారం నడుస్తున్నట్లయితే, చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరుగుతున్నట్లయితే గ్రామంలోని బాధితులు అధికారుల చుట్టూ కార్యాలయాలు చెట్టు తిరిగి ఫిర్యాదు చేయవలసిన అవసరం ఉండేది కాదని, గత ఐదేళ్లుగా నరసాపురం లో గల బోడ కొండను చట్ట విరుద్ధంగా నిబంధనలు పాటించకుండా బినామీల పేరుతో మెటల్ క్వారీ నిర్వహిస్తూ క్వారీ వల్ల వచ్చే నిధుల్లో వన్ పర్సెంట్ కూడా ఇప్పటివరకు గ్రామ అభివృద్ధికి కేటాయించకుండా మరో పక్క క్వారీ వల్ల నష్టపోతున్నటువంటి రైతులకు గాని బాంబు బ్లాస్టింగ్ వల్ల ఇల్లు ధ్వంసం కాబడిన ఇళ్లకు గానీ ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా బాధితుల ఆవేదనను కనీసం లెక్కచేయకుండా స్థానిక అధికారులను మేనేజ్ చేస్తూ చెలరేగిపోతున్న మైనింగ్ మాఫియాకు తమ సంఘం సరైన గుణపాఠం చెప్తుందని ఆయన హెచ్చరించారు. బాధితులు ఒక్కరు ఉన్న పదిమంది ఉన్న వారికి జరిగిన నష్టానికి న్యాయం జరగాలని అంతేగాని గ్రామంలో ఎక్కువ మంది మైనింగ్ మాఫియాకు కొమ్ముకాసినంత మాత్రాన అక్కడ ఎటువంటి తప్పు జరగనట్లు కాదని ఈ విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. దీనిపై త్వరలోనే గ్రీన్ ట్రిబ్యునల్ ఢిల్లీ లో కూడా కేసు వేయబోతున్నట్లు ఆయన తెలియజేశారు. క్షేత్రస్థాయి విచారణకు వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జీయాలజీ వారు మరియు స్థానిక తాసిల్దారు వారు జనబలం కాకుండా బాధితులకు జరుగుతున్న నష్టం పై మరియు సుప్రీంకోర్టు సమత జడ్జిమెంట్ కి వ్యతిరేకంగా మరియు పిసా చట్టం నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న మైనింగ్ పై జెన్యూన్ రిపోర్టు ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆయన కోరారు. గ్రామంలోని కొంతమంది వ్యక్తులు ద్వారా మెటల్ క్వారీ బాధితులకు ప్రాణహాని ఉందని వారికి రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. క్వారీ బాధితులకు న్యాయం జరిగే వరకూ ఆదివాసి సంక్షేమ పరిషత్ వెన్ను చూపదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రస్తుతం రంపచోడవరం డివిజన్ పర్యటనలో ఉన్న జిల్లా కలెక్టర్ గారు నరసాపురం మెటల్ క్వారీ పై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## డాక్టర్స్ సమస్యత్వరగాపరిష్కరించండి..



కూనవరం:అక్టోబర్14: (నేటి శుభోదయం) : ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు. నిర్వహిస్తూనే రెండు రోజులు పి హెచ్ సి లలో నల్ల రిబ్బన్లు వేసుకొని నిరసన కార్యక్రమాలు చెయ్యడం జరుగుతుంది అని డాక్టర్స్ సమస్యలు త్వరగాపరిష్కరించండి మండల కేంద్రంలో ఉన్న పి హెచ్ సి లో సిబ్బంది నల్ల రిబ్బన్లు వేసుకొని డ్యూటీలో హాజరు కావడం జరిగింది.దీనికి గల కారణాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పి హెచ్ సి డాక్టర్స్ అందరు వారి డిమాండ్స్ సాధన కొరకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద గత 10 రోజులుగా ధర్నాలు చేస్తున్నారు ఇన్ సర్వీస్ పి జి కోటలో సీట్లు తగ్గించారు అని, ఏజెన్సీ అలవెన్స్ ఇవ్వడం లేదు అని, టైమ్ బాండ్ పదోన్నతులు కల్పించాలని ఇంకా కొన్ని రకాల డిమాండ్లతో వారు గత 10 రోజులుగా ధర్నాలు చేస్తున్నారు ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్న ప్రభుత్వం వారు డాక్టర్లుకి న్యాయం చేసే నిర్ణయం నిర్ణయం తీసుకొవడం లేదు మా భవిష్యత్ కి కచ్చితమైన బరోసా కావాలని డాక్టర్స్ ధర్నా కొనసాగిస్తున్నారు అత్యవసర పరిస్థితులలో సేవలు అందించాల్సిన డాక్టర్స్ ఇలా ధర్నాలలో ఉండటం మన రాష్ట్ర ప్రజలకు మంచిది కాదని ఈ విషయాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, అలాగే డిప్యూటీ సీఎం గారు, మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు త్వరగా చర్చించి పి హెచ్ సి డాక్టర్స్ కి న్యాయం చేసి త్వరగా విధులకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు మరియు ఐ ఎన్ టి యు సి డివిజన్ అధ్యక్షులు డి శ్రీనివాస్ కోరారు లేదంటే ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడుతాయని అన్నారు. డాక్టర్స్ ధర్నాలో ఉన్న ఇన్ని రోజులు హాస్పిటల్ లలో ఉన్న హాస్పిటల్ పారామెడికల్ మరియు ఫీల్డ్ సిబ్బంది పేషంట్స్ కి అన్ని రకాల అత్యవసర సేవలు అందిస్తూ వస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏజెన్సీ ఏరియాలో ఇప్పటి వరకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా హాస్పిటల్ పారామెడికల్ మరియు ఫీల్డ్ సిబ్బంది సేవలు చాలా చక్కగా చేస్తూనే ఉన్నారు. కాని ఈ అత్యవసర పరిస్థితులలో ఉండాల్సిన డాక్టర్స్ లేకపోవడం వలన కొన్ని అత్యవసర పరిస్థితులలో పేటెంట్స్ కి అందించాల్సిన వైద్య సేవలలో పొరపాటున జరగరానిది ఏదైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరు అనేది ఒకసారి ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆలోచించాలని అధికారులను కోరుతున్నామని అన్నారు హాస్పిటల్ లో పని చేస్తున్న వైద్య సిబ్బంది ధైర్యంగా వైద్య సేవలు అందించాలంటే డాక్టర్స్ అందుబాటులో ఉండాలని అలా లేని పక్షాన ఉద్యోగులు కూడా కొంత భయాందోళనలకు గురయ్యే అవకాశం ఉందని గుర్తు చేశారు ఈ పై విషయాలను కూడా దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు డాక్టర్స్ తో చర్చించి త్వరగా విధులకు పంపించాలని పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి ఉద్యోగులు ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుజ్జా సీతమ్మ, రవ్వ రామాంజనేయులు, హాస్పిటల్ సిబ్బంది,యం ఎల్ హెచ్ పి లు,104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో మాగి ముఖేష్ కు ఘన సన్మానం...

### మండల స్థాయిలో అన్యాయాన్ని అరికట్టే విధంగా పనిచేస్తా

### - సమాచార హక్కు చట్టం సాధన కమిటీ బోనకల్ ఇంచార్జ్..



రాథోడ్, బోనకల్, నేటి శుభోదయ అక్టోబర్ 14 :: హైదరాబాద్ రవీంద్రభారతి లో జరిగిన సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిషనర్ పీ.వీ శ్రీనివాసరావు మరియు ఆర్టిఐ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ చేతుల మీదగా మాగి ముఖేష్ కు ఘన సన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం అధ్యక్షుడు మాగి ముఖేష్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ అధికారులకు ఎవరైనా అన్యాయం జరిగిందని తెలిసినచో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని వారికి న్యాయం జరిగే విధంగా పనిచేస్తానని అన్నారు. మండల స్థాయిలో అన్యాయాన్ని అరికట్టే విధంగా ఆర్డీఐ ని ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని సామాన్యులకు ఆర్టిఐ గురించి పూర్తిగా అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్, ఆర్టిఐ రాష్ట్ర కమిషనర్ పీ.వీ శ్రీనివాసరావు,డీ. భూపాల్, ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, ఆర్టిఐ సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర్య స్రవంతి, మరియు 33 జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డ్. నందు అన్నప్రాసన కార్యక్రమానికి విచ్చేసిన.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు.



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి అక్టోబర్14..: సత్తుపల్లి పట్టణం వ్యవసాయ మార్కెట్ నందు. విరాట్ నగర్ కాలనీకి చెందిన బావి బ్రహ్మచారి. అరుణ. కుమారుడు. చి. శశాంత్ సాయి అన్న ప్రసన్న వేడుకార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్. దోమ ఆనంద్. సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు. సీనియర్ నాయకులు కమల్ పాషా. మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు లో శిరీషదేవి ఆధ్వర్యంలో కూనవరం తెలుగు దేశం నూతన మండల అధ్యక్షులు గా ఎడవల్లి భాస్కరరావు ని ప్రకటించిన ఎమ్మెల్యే శిరీష దేవి...



కూనవరం: అక్టోబర్14: ( నేటి శుభోదయం ): అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం, మంగళవారం రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు లో శిరీషదేవి ఆధ్వర్యంలో కూనవరం తెలుగు దేశం నూతన మండల అధ్యక్షులు గా ఎడవల్లి భాస్కరరావు ని ప్రకటించడం జరిగింది. అందుకు ఎమ్మెల్యే శిరీష్ దేవి కి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మంత్రి లోకేశ్ కి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కి నియోజకవర్గ అబ్జర్వ్ చెల్లిబోయిన శ్రీనివాస్ యాదవ్ గిరికి ఎడవల్లి భాస్కరరావు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే శిరీషా దేవి ఆదేశాలు ప్రకారం పార్టీ సిద్ధాంతాలు ప్రకారం పని చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్:తోటకూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు మాజీ బీసీ సెల్ అధ్యక్షులు సోమాక సత్యనారాయణ ,గ్రామ కమిటీ ఉప అధ్యక్షులు తుంగల కానరావు,మండల ఉప అధ్యక్షులు సెలికాని ఉమా మహేశ్వరావు ,అరకు పార్లమెంటు ఎస్టీ సెల్ మాడకం చిన్ని ,కూనవరం గ్రామ కమిటీ అధ్యక్షులు ఏచూ రవి ,రేగులపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు బొగ్గ ముత్యాయ మోసం రాము,మండలా కార్యదర్శి చింతం రమేశ్ తుంగల కల్యాణ్ చందు సార్లంక విజయకుమార్ ఈ కార్యక్రమం లో తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సత్తుపల్లి నియోజవర్గంలో ఓటు చోర్ సంతకాల సేకరణ.



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి అక్టోబర్ 14.: సత్తుపల్లి నియోజకవర్గం లో సత్తుపల్లి 12వ వార్డులో ఓటు చొర్ సంతకాలు సేకరణ గుడ్లూరు రవి మరియు సత్తుపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రేజర్లలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**వైరా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం**



వైరా, నేటి శుభోదయ : సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలోవైరా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటివైద్యశిభిరంమంగళవారంవిజయవంతమైంది. ఈ ఉచిత వైద్య శిభిరంలో సుమారు 200మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 25 మందికి కంటి అపరేషన్స్ గుర్తించారు. ఈ సందర్భంగా



క్యాంపు చైర్మన్ పెనుగొండ రమేష్, క్యాంపుకు సహకరించిన జక్కుల ప్రభాకర్ మాట్లాడుతూ వైరా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య సేవలుఅందించడంఅభినందనీయమన్నారు. పేదలకు సేవ చేయటం ద్వారా మానవ జన్మకు సార్ధకత ఉంటుందన్నారు. లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఐ హాస్పిటల్ చైర్మన్, ఐ హాస్పిటల్ నిర్వాహకులు లయన్ శ్యాంబాబు ఉండ్రు, డాక్టర్ రవిచంద్ర, కంటి ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వీస్ కోఆర్డినేటర్ గంధ్ర సోమిరెడ్డి, జోన్ చైర్మన్ రమేష్, సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి, సెక్రెటరీ ఎమ్మెస్ ఎన్వి రమణ, ట్రెజరర్ వెంకటేశ్వరరావు, సత్తుపల్లి లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేద పాఠశాలకు గ్యాస్ స్టవ్ వంట సామాగ్రి వితరణ



వైరా , నేటి శుభోదయ :: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పుతుంబాక కృష్ణమూర్తి ఇంద్రాణి దంపతుల కుమార్తె వీణ, శ్రీ సత్యసాయి వేద పాఠశాలకు గ్యాస్ స్టవ్ వంటసామాగ్రిని సోమవారం రాత్రి



ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వేద పాఠశాలకు దాతలు ద్వారా మౌలిక సదుపాయాలు వేద పాఠశాలకు అందించామని, అదే విధంగా గోశాలు కావలసిన గ్రాస్ ను తౌడును కూడా అనేకమంది దాతల ద్వారా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. వేద పాఠశాలకు వీణ అవసరం నిమిత్తం



మంగళవారం గ్యాస్ స్టవ్ ను, వంట సామాగ్రి 7000 రూపాయలతో అందించడం పట్ల ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరు తమ సంపాదనలో కొంత సేవా కార్యక్రమాలకు కేటాయించాలని తద్వారా మానసిక సంతృప్తిని పొందాలని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ సభ్యులు చింత నిప్పు వెంకటయ్య, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, ఘాట్ సర్వీస్ కోఆర్డినేటర్ కన్యదారి హనుమాయమ్మ, కన్యదారి శ్రీనివాసరావు, చింతోజు సీత, వేద పాఠశాల అర్చకులు దుర్భాకుల కుమార్ శర్మ, రాధిక, కామేశ్వరి, వేద పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత అందించాలి .

**గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం.**

**ఘనంగా జివి రామన్ జన్మదిన వేడుకలు .**



ఏన్కూర్, నేటి శుభోదయం:: ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూత అందించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. మార్పు స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు



దంపతుల పెద్ద కుమారుడు గుడిమెట్ల వెంకట రామన్ జన్మదినాన్ని మంగళవారం ఏన్కూరు మండలం పరిధిలోని జన్నారం చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. జన్నారం ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు, వసతులు ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు. చదువును కొనుక్కోలేని నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని, పేద విద్యార్థుల చదువుకు చేయూత అందించాలని, బడుగు బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు నిలయాలైన ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తూము సుధాకర్, జన్నారం మాజీ ఉప సర్పంచ్ అడపా రామారావు, గార్లఒడ్డు సొసైటీ ఉపాధ్యక్షులు రేగళ్ల తిరుమలరావు, రైతు సంఘం మండల నాయకులు నేలపట్ల బాబు, పచ్చకాయల వెంకన్న, సంపసాని వెంకటేశ్వర్లు, జన్నారం ఎంపిపిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సాధం దివ్య, ఉపాధ్యాయులు కుదురుపాక నాగమణి, అంగన్వాడీ టీచర్ సరస్వతి, మార్పు స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల వెంకట రమణ, గుడిమెట్ల తిరుపతయ్య, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడి రైతుల సంక్షేమమే శ్రీజ డైరీ ప్రథమ లక్ష్యం



పులిచెర్ల, అక్టోబర్ 14,(నేటి శుభోదయ) :పాడి రైతుల సంక్షేమమే శ్రీజ డైరీ ప్రథమ లక్ష్యమని శ్రీజ డైరీ పాకాల ఏరియా మేనేజర్ ప్రకాష్ అన్నారు. పులిచెర్ల మండలం కొమ్మిరెడ్డిగారిపల్లి బి ఎం సి పరిధిలోని శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దీపావళి కానుకగా పాల మిత్రులకు మిక్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ ప్రకాష్ శ్రీజ డైరీ సభ్యత్వం వలన కలిగే లాభాలు పాడి పశువులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు సూపర్వైజర్ రాజేష్ పాడిపశువుల సంరక్షణపై అవగాహన కల్పించారు. పి బి ఐ అధికారిణి నిరోషా,శ్రీజ సంస్థ గ్రామ మండల స్థాయిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పాలమిత్రులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మోతీ సాగర్ రెడ్డి,రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## విశాఖలో డేటా సెంటర్ గూగుల్ తో ఏపీ చారిత్రాత్మక ఒప్పందం



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: విశాఖలో వన్ గిగావాట్ హై పర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఢిల్లీలో గూగుల్ చారిత్రాత్మక ఒప్పందం కుదురుస్తుంది. మంగళవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, ఐటి కమ్యూనికేషన్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ , గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్, కొరియన్, గ్లోబల్ ఇన్ఫ్ ప్రా ట్ర క్చర్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ కోలే, గూగుల్ క్లౌడ్ ఆసియా పసిఫిక్ విభాగం అధ్యక్షులు కరణ్ బజ్వాలు పాల్గొన్నారు . విశాఖను ఏఐ సిటీగా మా ర్చేందుకు పునాది వేసే ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సుమారు 15 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఆసియా లోనే ఆ సంస్థ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద ప్రాజెక్టు ఇదే ఈ ప్రాజెక్టు ద్వారా 2028 -32 మధ్య రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా పదివేల518 కోట్లు సమకూరుతుందని 1,88,220




ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడుతుంది. గూగుల్ క్లౌడ్ ఆధారిత కార్యక్రమాల ద్వారా ఏటా 9,553 కోట్ల చొప్పున ఐదేళ్లలో 47,720 కోట్ల ఉత్పాదిక జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న పెద్దిరెడ్డి



పులిచెర్ల, అక్టోబర్ 14,(నేటి శుభోదయ) : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని మంగళవారం మాజీ మంత్రి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులకు వేద పండితులు ఆశీస్సులు అందజేశారు.



ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకి స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు. ఎమ్మెల్యే వెంట పులిచెర్ల ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు నాదముని రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గూగుల్ తో ఒప్పందంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం

**రాష్ట్ర ఐటీ అభివృద్ధిలో గూగుల్ పెట్టుబడి ఒక గేమ్ చేంజర్**

**మొన్న క్వాంటం వ్యాలీ, నేడు గూగుల్ ఏఐ డేటా సెంటర్**

**సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ కష్టం ఫలిస్తోంది**




ఏలూరు, నేటి శుభోదయ ::: ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖపట్నంలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ఒక గేమ్ చేంజర్ గా మారనుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై హర్షం వ్యక్తం చేస్తూ ఏలూరు ఎంపీ ఒక ప్రకటన విడుదల చేశారు.



ఈ ఒప్పందంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమ రూపు రేఖలు మారనున్నాయని , ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఐటీ సంస్థలను, పరిశ్రమలను తీసుకువచ్చి హైదరాబాద్ ను చంద్రబాబు నాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశారో గతంలో చూశామని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు తోపాటు నారా లోకేష్ ప్రత్యేక దృష్టికి సారించడంతో అనేక సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయన్నారు. వీరిద్దరి చొరవతో గత 16 నెలల్లోనే రాష్ట్రానికి 11 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం జరిగిందని, ఇప్పుడు గూగుల్ డేటా కంపెనీలో రాకతో ఆంధ్రప్రదేశ్ యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ, నైపుణ్య అవకాశాలు లభించబోతున్నాయన్నారు. పరిశ్రమలు తీసుకురావడంతోపాటు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి వారు ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకునే విధంగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోందని, అంతేగాకుండా పాఠశాల స్థాయి నుంచి ఏఐ పాఠ్యాంశాలను స్కూల్ సిలబస్ లో చేర్చుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సంస్థ రానున్న ఐదు ఏళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ పెట్టుబడి విశాఖలో పెట్టనుందన్నారు. భారతదేశంలో ఈ కంపెనీకి ఇప్పటివరకు పెట్టిన అన్నిటికంటే ఇదే అతిపెద్ద పెట్టుబడి కాబోతోంది, ఇక్కడ నుంచి 12 దేశాలతో సబ్ సీ-కేబుల్ విధానం ద్వారా అనుసంధానం జరుగుతుందని, దీనితో విశాఖ గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా మారనుందని సంతోషం వ్యక్తం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తూ, మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీ, నేడు విశాఖపట్నంకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఐటీ పరిశ్రమల మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

## ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర సెమినార్కు ఎంపికైన తిరుమలాయపాలెం ఉపాధ్యాయులు

**తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి వారి మొదటి గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ రాష్ట్ర సెమినార్ కు ఎంపికైన పెసర ప్రభాకర్ రెడ్డి ఆర్టికల్ ఎంపిక**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి వారుసంయుక్తంగా నిర్వహిస్తున్న విద్యార్థుల విద్యా పనితీరు, కెరీర్ ఎంపికలపై కౌన్సెలింగ్ ప్రభావం అనే అంశంపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర సెమినార్ కు పెసర ప్రభాకర్ రెడ్డి రాసిన ఈరోజు నేర్చుకోండి - రేపు నాయకత్వం వహించండి అనే ఆర్టికల్ ఎంపిక అయింది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర సెమినార్ కు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మేధావుల నుండి మొత్తం 105 పరిశోధన ఆర్టికల్స్ తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి కి అందినాయి. వీటిని నిపుణుల బృందం క్షుణ్ణంగా పరిశీలించి 30 మందిని ఎంపిక చేసింది. ఈ ఎంపిక చేసిన వారిలో ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, తిరుమల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డి ఈరోజు నేర్చుకోండి - రేపు నాయకత్వం వహించండి అని ఆర్టికల్ ఎంపికైంది అని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి డైరెక్టర్ శ్రీ రమేష్ గారు ఉత్తర్వులు పంపినారు. ఎంపికైన అభ్యర్థులు తమ పేపర్స్ ను ఈనెల 15వ తారీకు అనగా బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణ మరియు పరిశోధన మండలి వారి కార్యాలయంలోని గోదావరి ఆడిటోరియంలో తమ తమ పేపర్స్ ను విద్యావేత్తలు ,మేధావులు, అధికారుల ఎదుట ప్రజెంట్ చేయాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి వారు గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పై నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర సెమినార్కు పెసర ప్రభాకర్ రెడ్డి వ్యాసం ఎంపిక కావడం పట్ల తిరుమలాయపాలెం మండలం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ వరంగల్ ఆర్ జెడి సత్యనారాయణ రెడ్డి ఎంఈఓ శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నరేందర్, నాగేశ్వరరావు, ఉమాదేవి, శ్రీనివాసరావు, రఘుబాబు, ప్రసాద్, గోపమ్మ, హనుమంతు, హమీద్, శేషఫని, కృష్ణకళ, శోభన, విజయలక్ష్మి, శ్రీదేవి, శ్యాం కుమార్, తదితరులు అభినందనలు తెలిపారు.

## డి సి సి, కాంగ్రెస్ అధ్యక్ష పదవి బెల్లం శ్రీనివాస్ కు ఇవ్వాలని ఏఐసీసీ ఇన్చార్జ్ మహేంద్ర జి కి వినతి పత్రం అందజేసిన జిల్లా కాంగ్రెస్ బృందం



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ తిరుమలాయపాలెం మండలానికి చెందిన బెల్లం శ్రీనివాస్ గారు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ వస్తున్నారు. గత ఆరు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం మండల పార్టీ అధ్యక్షుడుగా ఎనలేని కృషి చేసి మంచి మెజారిటీనీ అందించారు. వారు ప్రత్యక్షంగా మండల ప్రజల మనసు గెలిచి సొసైటీ డైరెక్టర్ గా, ఎంపిటిసీగా,సర్పంచ్ గా, జెడ్పీటీసిగా విజయం సాధించారు తెలంగాణ రాష్ట్ర జెడ్పిటిసిల సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు . గత పదేళ్లుగా అధికార పార్టీకి చెందిన వారు అనేక ఇబ్బందులకు గురి చేసిన, ఎన్నో ప్రలోభాలకు యత్నించినా, పార్టీ మార్పు కోసం ప్రయత్నించినా, నమ్ముకున్న కార్యకర్తల కోసం, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీ మారకుండా పార్టీకి సేవ చేస్తున్నారు. గత జిల్లా పరిషత్ ఎన్నికల్లో డబ్బు, అధికారాన్ని అడ్డుపెట్టుకున్న, జిల్లాలో గెలిచిన మూడు స్థానాల్లో తిరుమలాయపాలెం మండలం నుంచి 900 ఓట్ల మెజారిటీ తో కాంగ్రెస్ జెండా ఎగరేశారు. బెల్లం శ్రీనివాస్ సేవలకు తగిన గౌరవం ఇచ్చి ఇంకా మరింత సేవాలందించటానికి కాంగ్రెస్ అధిష్టానం డీసీసీ పదవి ఇవ్వాలని దరఖాస్తు ను అందజేశారు ఈ పొంగులేటి క్యాంపు ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి ప్రముఖ న్యాయవాది రామ సహాయం అరవింద్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, షేక్ కరీం, నల్లబెల్లి లింగన్న, అజ్మీర బాలాజీ, ఉపేందర్, సుదర్శన్ ,ఖాదర్ బాషా, వెంకటేశ్వర్లు, షేక్ నజీర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ యాదవ్ ను సత్కరించిన

**మల్లిబాబు యాదవ్, సింహాద్రి యాదవ్**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు



యాదవ్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగి, రాజ్యాలేలిన యాదవ కులం నేడు ఎవరికి వారే యమునా తీరిగా ఉండటం వలన, ఐక్యత లోపించడం వలన యాదవులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందలేకపోతున్నామని తెలిపారు. తెలంగాణలో బీసీలలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి రాజకీయంగా ప్రాధాన్యత లేకుండా పోయిందని, ఇంకా అలాంటి అవకాశవాద రాజకీయాలకు ఆస్కారం ఇవ్వకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు పార్టీలు వర్గాలకు అతీతంగా మన యాదవులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, దానికి గాను ఈనెల 17 వ తారీఖున జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ కు హైదరాబాదులో దాదాపు రెండు లక్షల మంది పాల్గొంటున్నారని, అ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుండి భారీ ఎత్తున యాదవులు తరలిరావాలని కోరారు. ఎన్నికల అనంతరం ఎంతో చైతన్యము గల ఖమ్మం జిల్లాకు తప్పకుండా వస్తానని నవీన్ యాదవ్ చింతల రవీందర్ యాదవ్ తెలిపారని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, రాజు యాదవ్, తుప్పాతి రవి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి ఇన్చార్జ్ శ్రీ మహేంద్ర జీని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ బృందం



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు నియమకం కోసం ఏఐసీసీ నియమించిన ఇంచార్జ్ శ్రీ మహేంద్రన్ జీని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ మంగళవారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం అమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఖమ్మం రూరల్ మండలం తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ నాయకుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ మండల కాంగ్రెస్ బృందం పాల్గొని ఏఐసీసీ నియమించిన ఇంచార్జ్ శ్రీ మహేంద్రన్ జీ కి కలిసి జిల్లా అధ్యక్ష పదవిపై వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భానోత్ రంగా నాయక్, రామావత్ వెంకన్న, నాగరాజు, గుగ్గిళ్ళ అంబేద్కర్ ,బోడ నగేష్, బోడ రమేష్, గూగులోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం

**పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



మంథని, అక్టోబర్-14 (నేటి శుభోదయ) : పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లో పెద్దపల్లి



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు డా. జయ్ కుమార్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ



అధ్యక్షుడు రాజ్ ఠాకూర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మూడు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకం జరుగుతుందని కార్యకర్తలు తమ అభిప్రాయాలను అబ్జర్వర్లకు స్వేచ్ఛగా తెలపవచ్చని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు.

## ఘనంగా సుబ్లేడు "సిఎస్ఐ" చర్చి పదో వార్షికోత్సవం



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని సిఎస్ఐ చర్చి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని పదో వసంతం లో అడుగుపెట్టిన సందర్భంగా గ్రామంలో క్రైస్తవ సంఘం ఆనందోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ పాస్టర్ రెవరెండ్ పరిమళరావు (అయ్యగారు) రేఖ (అమ్మగారు) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దేవుని ఆశీర్వాదాలతో చర్చి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహిళలు, పురుషులు, యువత, చిన్నారులు ఏసు ప్రభువుకు గీతాలు సమర్పించి, చర్చిని పండుగ వాతావరణంగా మార్చారు. పాస్టర్ మాట్లాడుతూ, "ఈ దేవాలయం విశ్వాసుల ప్రేమ, ప్రార్థనలతో నిర్మించబడింది. పదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ చర్చి దేవుని కృపతో మరింత సేవా కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా ప్రార్థిద్దాం" అన్నారు.





అనంతరం ప్రత్యేక ప్రార్థనలు జరిపి, విశ్వాసులు సమిష్టిగా దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. వేడుకల అనంతరం రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసి అందరూ ఆనందంగా భోజనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కీసర సంకీర్తన రెడ్డికి మహిళ సంఘస్తులు చేతుల మీదుగా సన్మానం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ సెక్రటరీ గండమల్ల సుందరరావు, సువార్త సేవకులు గడమల్ల యేసయ్య, రిపోర్టర్లు కామల్ల వీరయ్య, మెట్టు రుద్రరాజు, కామల్ల కిరణ్, గండమల్ల రవీందర్, నేతగాని అక్షయ్, కామల్ల రామన్న, సైదులు, సందీప్, నేతగాని సురేష్, సంఘస్తులు పాల్గొన్నారు.



## దీపావళి పటాకుల విక్రయానికి అనుమతి తప్పనిసరి
### - జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య



శామీర్ పేట అక్టోబర్ 14:నేటి శుభోదయ.: దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సీఐ గోపగాని గురువయ్య స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఎవ్వరూ బాణసంచా దుకాణాలు ప్రారంభించరాదని, అలా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సీఐ మాట్లాడుతూ – "ప్రజల భద్రత దృష్ట్యా పటాకుల విక్రయానికి నిబంధనలు కచ్చితంగా అమలు చేయబడతాయి. ఈ నెల 16వ తేదీలోగా వ్యాపారులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలి. లైసెన్స్ లేకుండా షాపులు పెట్టే వారి మీద ఎటువంటి రాయితీలు ఉండవు. నిబంధనలు పాటించని దరఖాస్తులు నేరుగా తిరస్కరించబడతాయి" అని తెలిపారు. అలాగే పటాకుల విక్రయం జరిగే ప్రదేశాలు అగ్ని ప్రమాదాలకు దూరంగా ఉండాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. "పండుగ సంతోషం ఎవరికీ ప్రమాదకరం కాకూడదు. అందుకే ప్రతీ ఒక్కరూ నిబంధనలను పాటించాలి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివరాలకు జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..
### తిరుమలలో విఐపీ బ్రేక్ సమయంలో దర్శనం చేసుకున్న నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్

నేటి శుభోదయ శంషాబాద్ : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతోఉండాలని ఆకాంక్షించినట్లు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున తిరుమలలో విఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు ఎల్గని వెంకటేష్ గౌడ్,యాదయ్య, గోకరి శ్రీశైలం గౌడ్ అనేగౌని శ్రీధర్ గౌడ్,మామిడి ప్రవీణ్ గౌడ్,ఆనెగోని అరుణ్ గౌడ్,నందు తదితరులు పాల్గొన్నారు.







### శంషాబాద్ ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థన,

తనతో పాటు వచ్చిన స్నేహితులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మండల ప్రజలందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారి ఆశీస్సులు కోరుకున్నాను" అని ఆయన తెలిపారు.

## కష్టానికి పట్టాభిషేకం!...
### తెలుగు యువత నాయకులుగా మంచి గుర్తింపు!...
### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బొర్రా నరేష్ కుమార్ కే అవకాశం అధిష్టానం!...



వి.ఆర్.పురం,అక్టోబర్14(నేటిశుభోదయ, ప్రతినిధి): కష్టానికి తగిన ఫలితం,తెలుగుదేశం పార్టీలో, దక్కిందనేచెప్పాలి, తెలుగుయువత నాయకులుగా!రాష్ట్ర స్థాయిలోగుర్తింపు తెచ్చుకున్న బొర్రా నరేష్ కుమార్,అందరూ ఊహించినట్లే మండల అధ్యక్షులుగా జిల్లాపార్టీ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బొర్రా నరేష్ కుమార్ నే పట్టాభిషిక్తుడిని చేసింది.నేడు మండల అధ్యక్షులుగా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. తెలుగుదేశంపార్టీఅధికారంలో లేని సమయంలో రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అందుకు తగ్గ ప్రతిఫలం ఇవ్వాలనే సంకల్పంతో ఉన్న అధిష్టానం అతి చిన్న వయసులో వరరామచంద్రాపురం, మండల అధ్యక్షులుగా పట్టాభిషేకం చేశారు.ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో యువతకు ప్రాధాన్యం ఇస్తున్నారానే విషయం తేటతెల్లమైంది. ఏది ఏమైనా వరరామచంద్రాపురంలో బొర్రా నరేష్ కుమార్,కి అన్నీవిధాలుగా బలాబలాలు ఇలా!సొంత సామాజిక వర్గం గట్టిబంగాఉంది.పార్టీలో అద్భుతమైన సహాకారం ఉంది. అన్నీకలిసివచ్చేఅంశాలే!అంగబలం, అర్ధబలం,అన్నీ సమపాళ్ళలో పార్టీని నడిపించే సత్తా కలిగిన బొర్రా నరేష్ కుమార్, స్థానిక రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు,మిరియాలు శిరీషా భాస్కర్ ఆశీస్సులు,ఎలాగూ ఉన్నాయి.తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చిన్న బాబు,ఆశీస్సులు బొర్రా నరేశ్ కుమార్ కి, మెండుగా ఉన్నాయి.ఏది ఏమైనా యువకుడికి పట్టం కట్టడం అందులో మంచి స్పీడ్,మంచి పెర్ఫార్మన్స్, అన్నీ రకాలుగా సమర్థుడు బొర్రా నరేష్ కుమార్, స్థానికులు,కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ,శ్రేణులు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.





# బాలికా శిశు రక్షణలో అగ్రగామి

### డాక్టర్ ఆండేకర్ శ్రీనివాస్ నేతృత్వంలో . మోర్డ్ ఎం ఓ ఏ ఆర్ డి సంస్థ సమాన హక్కుల కోసం పోరాటం.



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)అక్టోబర్ 14: ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్రం నుండి వెలుగుతున్న ఒక ఆశాకిరణం మనసులను తాకుతోంది. డాక్టర్ ఆండేకర్ శ్రీనివాస్, మదర్‌లవ్ ఆర్గనైజేషన్ ఫర్ అవేర్‌నెస్ అండ్ రూరల్ డెవలప్మెంట్ "మోర్డ్–ఎం ఓ ఏ ఆర్ డి" వ్యవస్థాపకుడు మరియు చైర్మన్‌గా, బాలికా శిశు సంరక్షణ, ఆడపిల్ల గర్భహత్య నివారణ, మరియు సమాన హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "బేటీ బచావో – బేటీ పడావో" పథక ఆవేశాన్ని ప్రతిబింబిస్తూ, డాక్టర్ శ్రీనివాస్ గ్రామీణ స్థాయిలో



అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తున్నారు. 1999లో స్థాపించబడిన "మోర్డ్–ఎం ఓ ఏ ఆర్ డి" సంస్థ, ఒక చిన్న స్వచ్ఛంద సేవా సంస్థగా ప్రారంభమై, ఈరోజు గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, బాలల సంక్షేమం వంటి రంగాలలో కీలక స్థానాన్ని సంపాదించింది. యాచారం మండలం చింతుల్ల గ్రామానికి చెందిన డాక్టర్ ఆండేకర్ శ్రీనివాస్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్‌గా, ఇరవై సంవత్సరాలకుపైగా ఉద్యమకారుడి తరహాలో గ్రామీణ ప్రజల ఆరోగ్య, సామాజిక అభివృద్ధికి సేవలందిస్తున్నారు.1997 నుండి 8,000 మందికి పైగా గ్రామీణ ప్రజలను చేరుకున్న "బేటీ బచావో అభియాన్" వర్క్‌షాప్‌లు, నాటకాలు, స్థానిక భాషా బోధన, అనుభవ కథనాల ద్వారా ప్రజలలో చైతన్యం పెంచుతున్నాయి. "ఒకప్పుడు కుమార్తెల పుట్టుకను భారంగా భావించిన కుటుంబాలు, ఇప్పుడు వారిని గర్వంగా స్వాగతిస్తున్నాయి" అని ఎం ఓ ఏ ఆర్ డి వాలంటీర్ ఒకరు చెప్పారు. డాక్టర్ శ్రీనివాస్ అభిప్రాయం ప్రకారం, "ఆడపిల్ల రక్షణ అంటే ఆమె సాధికారతే." ఎం ఓ ఏ ఆర్ డి సంస్థ వివిధ జిల్లాలలో సివింగ్, టైలరింగ్ , డిజిటల్ లిటరసీశిక్షణ కేంద్రాలను స్థాపించింది. గత ఇరవై ఐదు సంవత్సరాలలో 2,000కిపైగా యువతులు శిక్షణ పొంది స్వయం ఉపాధి మార్గంలో అడుగుపెట్టారు.మహిళల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ,600కిపైగాఉచితఆరోగ్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. పౌష్టికాహార అవగాహన, బాల్య వివాహాల నిరోధం, సానిటరీ హైజీన్ క్యాంపులు వంటి కార్యక్రమాలు రంగారెడ్డి, మహబూబ్ నగర్ నల్లగొండ జిల్లాలలో కొనసాగుతున్నాయి.ఇటీవల 1,500 మంది బాలికలకు ఉచిత సానిటరీ కిట్లు పంపిణీ చేయడం ద్వారా మాసిక ధర్మంపై ఉన్న అపోహలను తొలగించారు. డాక్టర్ శ్రీనివాస్ కేవలం చైర్మన్‌గా కాకుండా, ఒక ఉద్యమకారుడిగా ప్రతి గ్రామంలో ప్రజల మధ్యకి వెళ్తారు. రాలీలు నిర్వహించడం, జిల్లా అధికారులతో సమన్వయం చేయడం, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఆయన నిత్యకృత్యం.గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవా ఫౌండేష వంటి సంస్థల నుండి ఆయన సేవలకు గుర్తింపుగా పురస్కారాలు అందుకున్నారు.బ్రూణ హత్య మౌనంలో విస్తరిస్తుంది,దానిని డిజిటల్ యుగంలో ఎదుర్కోవాలి" అని డాక్టర్ శ్రీనివాస్ చెబుతున్నారు. అందుకే ఎం ఓ ఏ ఆర్ డి సంస్థ ఇప్పుడు సోషల్ మీడియా, రీల్స్, యూత్ క్యాంపెయిన్‌లు ద్వారా యువతను చైతన్యపరుస్తున్నారు . అక్టోబర్ 11 – అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా, డాక్టర్ ఆండేకర్ శ్రీనివాస్ ఎం ఓ ఏ ఆర్ డి సంస్థ చేసిన కృషి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.భారతదేశంలో 1,000 మంది మగవారికి 914 మంది ఆడపిల్లలు మాత్రమే ఉన్న నేపథ్యంలో, ఆయనలాంటి నాయకులు సమతుల్య మరియు న్యాయసమాజ నిర్మాణానికి దారితీస్తున్నారు.



## సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ గవాయ్ పైన దాడి, రౌండ్ టేబుల్ సమావేశం

### కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి సామెల్, ప్రకాష్ కారత్. సుప్రీంకోర్టు పార్లమెంటు పైన దాడిగా పరిగణిస్తూ నిందితున్ని కఠినంగా శిక్షించాలని వక్తుల డిమాండ్.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి అక్టోబర్ 14: ఇబ్రహీంపట్నం కేంద్రంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశానికి కెపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామెల్ అధ్యక్షత వహించడం జరిగింది. వక్తలు యం.ప్రకాష్ కారత్ కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, కొంఢ్రు రఘుపతి బిఎస్పి జిల్లా నాయకులు, బోస్ పల్లి.వీరేష్ తెలంగాణ ఉద్యమకారులు, రాములు సార్ ఆర్టీసీ రిటైర్డ్–డిఎం,ఏల్.మారయ్య మాల మహానాడు, ఎన్.పురుషోత్తం పూసల సంఘం, ఏ.వెంకటేష్, యం.అజయ్ తెలంగాణ రజక సంఘం, నాయకులు పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కవాయిపై జరిగిన దాడి భారత రాజ్యాంగం పైన భారత పార్లమెంటు పైన మొత్తం భారతదేశ పైనే దాడిగాచూడవలసిందిగా భారత దేశ ప్రజానీకాన్ని కోరడం జరిగింది. దాడీ వెనకాల ఎలాంటి శక్తులు ఉన్న వెనకడుగు వేయకుండా నిందితుల్ని కఠినంగా శిక్షిస్తేనే భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉంటాయని డిమాండ్ చేశారు. వాడు చెప్పుతో కొడితే, మనం ఆత్మగౌరవం అనే చెప్పుతో తిరిగి కొట్టకపోతే సమాజంలో ఆత్మగౌరవం లేని వ్యక్తులుగా మిగిలిపోతాం. హక్కుల కోసం ఐక్యంగా నిలబడదాం, నిందితున్ని శిక్షించే దాకా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జస్టిస్ గవాయ్ పై చెప్పుతో దాడి చేసిన సనాతన సన్నాసిని కఠినంగా శిక్షించాలని కోరుతూ రౌండ్ టేబుల్ నీర్వహించడం జరిగిందన్నారు. చెప్పుతో జ్ఞానాన్ని న్యాయాన్ని ఆత్మగౌరవాన్ని ఎవరు దెబ్బ కొట్టలేరని చెప్పిన, అమెరికన్ మాజీ ప్రెసిడెంట్ అబ్రహం లింకన్ పైన కూడా చెప్పుదాడి జరిగింది. అది జాతి అహంకారంతో విద్వేషపూరకంగా జరిగింది. అబ్రహం లింకన్ అదే చెప్పును తీసుకొని ముద్దాడి ఈ చెప్పును వేల సంవత్సరాలుగా మా పూర్వీకులు మరియు నా తాత ముత్తాతలు తయారు మా తండ్రిగారు తయారు చేశారని, ఈ చెప్ప తయారీ చేసిన శ్రమకు, చమటవాసన కు, గురుత్వాకర్షణ శక్తి తెలిసిన వాడిని కాబట్టి చెప్పు విలువ నాకంటే దాడి చేసిన వనీకి, చేయాలని కుట్రలు కుతంత్రాలు చేసిన వారికి తెలియదు, అని వివరణ ఇచ్చార గుర్తు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలేటి ఆటం, బండి.సత్తయ్య, కాలే.గణేష్ మాజీ సర్పంచ్,పి.జగన్ డివైఎఫ్ఐ, యం. ఆనంద్, కాళ్ల.జంగయ్య ఎమ్మార్పీఎస్, మంద.రాజు, చెరుకూరి కరుణాకర్ డీఎస్పీ పార్టీ, తదితరులు పాల్గొన్నారు.



# హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి

### దేవాలయాలు జోలికి వెళ్ళకండి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జోక్యం తో రైల్వే స్టేషన్ సమీపంలో సద్దుమణిగిన ఆలయాల సమస్య



నంద్యాల, నేటి శుభోదయ ::: ప్లీజ్ హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి, ఆలయాల జోలికి వెళ్ళకండి, ఎవరూ ఫిర్యాదు చేయకున్నా ఆలయాల పైకప్పు ఎలా తొలగిస్తారు, బాటసారులకు ఇబ్బంది లేకుండా ఉన్న సమూహా ఆలయాలు తొలగించాలని మీకు ఆలోచన ఎందుకు వచ్చింది, దేవుళ్ళకు నిత్యం సేవచేసే ప్రభుత్వ ఉద్యోగి టీచర్ నారాయణను రైల్వే స్టేషన్ లో ఒక రోజంతా ఎలా నిర్బందిస్తారు అంటూ రైల్వే అధికారులను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ ద్వారా క్లాస్ పీకారు. మంగళవారం నంద్యాల రైల్వే స్టేషన్ కు నూనెపల్లి నుంచి వచ్చే రహదారి పక్కన ఉన్న వినాయక గుడి, నాగుల కట్ట శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యం స్వామి, పరమేశ్వరుడు, శ్రీ వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ రాఘవేంద్ర స్వామి, నవగ్రహ చిన్న మండపాలు పూర్వం నుంచి ఏర్పాటు చేసుకొని మూలసాగరం, నూనెపల్లి, సాయిబాబా నగర్, ఎం ఎస్ నగర్, తదితర కాలనీల భక్తులు పూజలు చేసూకుంటూ తమ మొక్కుబడులు తీర్చుకీంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు నారాయణ, వారి మిత్ర బృందం ఈ సామూహిక చిరు ఆలయాల్లో ప్రతి పండుగ ఘనంగా జరుపుకొని అటు వెళ్లే బాటసారులకు అన్న ప్రసాద వితరణ చేస్తూ వస్తున్నారు. ఉన్నట్టుండి నంద్యాల రైల్వే డివిజనల్ ఓ అధికారీ ఇక్కడ ఈ ఆలయాల గోల ఎలా, వెంటనే వాటిని తీసివేయండి అంటూ నంద్యాల రైల్వే పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం, సోమవారం రాత్రి ఆలయాల పర్యవేక్షకుడు నారాయణను రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని ఆలయాలపై ఉన్న రేకులు ఉటాహుటిన తొలగించారు. ఇది తెలుసుకున్న నూనెపల్లి, మూలసాగరం, రైల్వే స్టేషన్ ప్రాంతం లోని కాలనీల ప్రజలు, హిందూసంఘాల ప్రతినిధులు సుమారు మూడు వందల మంది ఆలయాల వద్దకు చేరుకొని ఎవరికీ ఇబ్బంది లేని మా ఆలయాలు ఎందుకు తొలగిస్తున్నారని రైల్వే పోలీసులు, అధికారులతో వాదనకు దిగారు. రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎన్.పి.నవీన్ గౌడ్, చింతలపల్లి వాసు తదితరులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఫోన్ ద్వారా సమస్య తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైల్వే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, దేశ ప్రధాని నంద్యాల జిల్లాకు వస్తున్న సమయంలో ఇలాంటి సరైనవి కాదని, భక్తుల మనోభావాలు కాపాడాలని, తొలగించిన రేకుల షెడ్ వెంటనే వేయాలనీ, పూర్వం నుంచి ఉన్న ఆలయాలు అలాగే యధావిధిగా ఉండేలా రైల్వే అధికారులు చూడాలని కోరడంతో రైల్వే అధికారులు వెనక్కు వెళ్లడంతో సమస్య సద్దుమణిగింది. దీంతో హిందూ సంఘాల ప్రతినిధులు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్, చింతలపల్లి వాసు, శేష సాయి, రంగస్థల కళాకారుడు శివరామిరెడ్డి, కన్నయ్య, బసవరాజు, రాం ప్రసాద్, నాగదీప్, నాగభూషణం, చందు తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదములు చెప్పారు.











## పెన్షన్, ఆధార్,రైస్ కార్డు ఉపాధి హామీ ముఖ్యమైన విషయాలపై!..

### అవగాహన కార్యక్రమం!..

### ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ ఫౌండర్-డైరెక్టర్ ఉండవల్లి గాంధీ బాబు!..




వి.ఆర్.పురం అక్టోబర్14(నేటి శుభోదయ ప్రతినిధి): పెన్షన్, ఆధార్,రైస్ కార్డు,ఉపాధిహామీ, మ్యూనిటీషన్,లెట్ బర్త్, లేట్ డెత్,ముఖ్యమైన,తదితర అంశాలపై ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు,ఆధ్వర్యంలో, గిరిజన యువతకు



పథకాలపై,పథకాల అమలుతీరుపై అవగాహన కార్యక్రమం,శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, ప్రోగ్రామ్ నిర్వాహణ అధికారి,రామ్ గోపాల్ రావు,వివరించారు. మంగళవారం ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ, ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో



డాక్టర్ స్వర్ణలత,ఏ.ఎస్.డి.ఎస్, సంస్థలో కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,హాస్పిటల్లో హెల్త్ స్కీమ్స్,హెల్త్ ఇన్స్ రెన్స్,గురించి వివరించామన్నారు.తదుపరి కూనవరంమండల,సి.హెచ్.సి,హాస్పిటల్ వైద్యులు మహేష్,ఎం.ఎస్,గుండెకు సంబంధించి, కొన్ని విషయాలు చెప్పారు. గుండె పోటు వచ్చిన వారికి సి.పి.ఆర్,పై అవగాహన కల్పించారు.ఈ భారీ అవగాహన కార్యక్రమంలో 40 గ్రామాల నుంచి 80 మంది యూత్ లీడర్స్,ఫిసా మెంబర్స్,రైతులు,ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సి.పి.ఆర్!అవేర్నెస్ ప్రోగ్రామ్స్!..

### అక్టోబర్17 వరకు!.. - డాక్టర్ స్వర్ణలత!..





వి.ఆర్.పురం,అక్టోబర్ 14(నేటి శుభోదయ ప్రతినిధి): సి.పి.ఆర్,అవేర్ నెస్ ప్రోగ్రామ్స్ వరరామచంద్రాపురం, మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో, సచివాలయాల్లో సి.పి.ఆర్(క్యాడియా పాలమానారి రేషసిషన్)కార్యక్రమంలోఈ నెల 17 వరకు నిర్వహిస్తామని డాక్టర్ స్వర్ణలత,స్పష్టం చేశారు. మంగళవారం మీడియా కు ప్రెస్ నోట్, విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్




స్వర్ణలత.మాట్లాడుతూ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,రేఖపల్లిపరిధిలో ని సి.పి.ఆర్,అనే అద్భుతమైన కార్యక్రమం చేయటంజరిగిందని వివరించారు. ఈకార్యక్రమం అక్టోబర్ 13నుండి 17వరకు జరుగుతుందని,ఈ సి.పి.ఆర్, అనేది ఎవరికైనా గుండె, పోట్టా, లేదా ఆకస్మాత్తుగా! కళ్ళుతిరిగి పడిపోయినా వారికి ఏలా సేవ్ చేయడం,ఏలా వారికి గాలి పీల్చే విధానంగూర్చివివరంగా చెప్పామన్నారు. నేడు 6 సచివాలయాల్లో,ఉప కేంద్రం పరిధిలో ఈ సి.పి.ఆర్, గురించి స్కూల్స్ లో,హాస్టల్లో పరిధిలో వున్న ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో,మెడికల్ కు సంబంధించి పి.హెచ్.ఎన్, భద్రకాళి,హెచ్.వి, సీత,ఏ.ఎన్. ఎం ,లు,సి.హెచ్.ఓ,లు హెచ్.ఏ,లు ఆశలు పాల్గొన్నారు.

### కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో

## నూతన దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



నేటి శుభోదయ దినపత్రిక కల్లూరు ప్రతినిధి పాలకుర్తి. అక్టోబర్ 14.: చెన్నూరు గ్రామంలో తమ్మిశెట్టి రంగయ్య. రమణ. కుమారుడు వరుడు. చి.. మహేష్ వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని నూతన



దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. చెన్నూరు గ్రామంలో చెన్నూరు గ్రామంలో కాకర్ల రామకృష్ణ నివాసంలో కాంగ్రెస్ నాయకుల్ని కలుసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో చెన్నూరు ఎంపీటీసీ సర్పంచి కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవాలి అని ఎటువంటి విభేదాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ల గెలుపు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కానీ చిన్నూరు కాంగ్రెస్ నాయకులకు తెలియజేసిన డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగాం నీరజ ప్రభాకర్ చౌదరి. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్రావు కల్లూరు మండల పట్టణ చెన్నూరు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి కామ్రేడ్ బేతిని రాఘవయ్య . 28. వ. వర్ధంతి




దమ్మపేట ప్రతి నిధి నేటి శుభోదయ-: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాచారం గ్రామంలో కామ్రేడ్ బేతిన రాఘవయ్య 28వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మొట్టమొదట రాఘవయ్య స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను సీనియర్ నాయకులు యంద్రాతి అప్పారావు ఎగురవేశారు చిత్రపటానికి పూలమాల మాజీ జిల్లా కమిటీసభ్యులు దొడ్డా లక్ష్మినారాయణ వేసి. ఘనంగా నివాళులు అర్పించారు తరువాత పార్టీ మండల కమిటీ సభ్యులు. పిల్లి నాయుడు అధ్య క్షతన సభ జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కమిటీ సభ్యులు. పిట్టల అర్జున్. మండల కార్యదర్శి. మరియు జిల్లా కమిటీ సభ్యులు. మోరంపూడి శ్రీనివాసరావులు. మాట్లాడుతూ అమరజీవి. బేతిని రాఘవయ్య ప్రపంచంలో నే. మహత్తరమైన గొప్ప సిద్ధాంతం. కలిగిన మార్క్సిస్టు. సిపిఎం పార్టీ ని. నమ్మి. ఎర్రజెండా ను. చేతబట్టి. కార్మికుల కోసం. వ్యవసాయ కార్మికులు. రైతులు పేదలు కోసం జీవితాంతం పనిచేశారని కొనియాడారు. ఈప్రాంతంలో పార్టీ అభ్యర్థి కోసం ఎనలేని కృషి చేశారు అని ఘనంగా నివాళులు అర్పించారు రాఘవయ్య ఏఆశయాల కోసంపనిచేశారో. వాటి అమలు కోసం మనందరం పనిచేసినప్పుడు రాఘవయ్య కు. ఘనంగా నివాళులు అర్పించిన వారం అవుతాం అని అన్నారు కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం. లు. ఎన్ని కల. సమయంలో చేసిన వాగ్దానాలను అమలుచేయడం కోసం. పాలకవర్గాలు మెడలు వంచి. పోరాటాల ద్వారా ప్రజల తరుపున మనం పనిచేయాలని కోరారు. అప్పుడే బేతిని రాఘవయ్య ఆశయాలు సాధించిన వారం అవుతాం అని రాఘవయ్య కు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సభలో నాచారం పార్టీ శాఖా కార్య దర్శి ఆభోతు చెన్నకేశవలు కొండారు యల్లమంద. యంద్రాతి. సత్యం. కోమటి వెంకటేశ్వరరావు శ్రీరాం పురం గ్రామ. పార్టీ మండల కమిటీ సభ్యులు. మోరంపూడి కేశవరావు. పర్వతనేని కాంతారావు. నాచారం డాక్టర్ రవీంద్ర. సుదర్శన రావు. ఆర్. సూరిబాబు. పాపారావు. కోమటి రంగయ్య. రామారావు. బేతిని రాఘవయ్య గారి మనుమడు. బేతిని రమేష్. నాచారం గ్రామ. వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బేడ బుడగ జంగం రిజర్వేషన్ సమస్య ప్రధానమంత్రి దృష్టికీ తీసుకెళ్లుతా

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




నంద్యాల, నేటి శుభోదయ ::: బేడ బుడగ జంగం కమ్యూనిటీకి మళ్లీ (ఎస్ సి ) హెూదా కల్పించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపడం జరిగిందని, తాను కూడా పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం దృష్టికీ రెండు సార్లు తీసుకెళ్ళానని, మన నంద్యాల జిల్లా పర్యటనకు వస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దృష్టికి కూడా బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ సమస్య తీసుకెళ్లుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం శ్రీనివాసనగర్ లోని బుడగ జంగం కాలనిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించి ప్రధాన మంత్రి సభకు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంచార జాతిగా, బిక్షాటనచేస్తూ జీవనం కొనసాగిస్తు న్నారని, ఎంతో మంది ఉన్నత చదువులు కూడా చదివారనీ, ఎస్ సి రిజర్వేషన్ ఉండి ఉంటే ప్రభుత్వం ఉద్యోగం సాధించేవారని, చదువుల్లో 98 శాతం మార్కులు వచ్చిన బేడబుడగ జంగం విద్యార్థులు రిజర్వేషన్ లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీకు ఎస్ సి రిజర్వేషన్ కల్పించి న్యాయం చేస్తుందన్న నమ్మకం నాకు ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఒక పురోగతిశీలమైన చర్యగా జె.సి. శర్మ (ఐ.ఏ.ఎస్ రిటైర్డ్) నేతృత్వంలో ఒక ఏకగుణ కమిషన్‌ను ఏర్పాటు చేసిందనీ, కమిషన్ సమగ్రంగా అధ్యయనం చేసి బేడా బుడగ జంగం సామాజిక, ఆర్థిక, విద్యా నేపథ్యాలను పరిగణనలోకి తీసుకుని, ఈ సామాజిక వర్గాన్ని తిరిగి చేర్చాలని సిఫార్సు చేసిందనీ ఆమె అన్నారు. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర మంత్రివర్గం, శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, బేడా బుడగ జంగం కులాన్ని ఎస్ సి జాబితాలో చేర్చాలని కేంద్రానికి సిఫారసు చేసిందని, ఈ ఫైల్ లిరిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్ జిఐ ), న్యూ ఢిల్లీ కార్యాలయంలో పెండింగ్‌లో ఉందని, ఆర్ జి ఐ కార్యాలయంతో దౌత్యంగా చర్చించి, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎలాంటి అనవసర ఆలస్యం లేకుండా, వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లయితే, బెద బుడగ జంగం సామాజిక వర్గానికి నిజమైన న్యాయం జరుగుతుందనీ, ఇతర జాతులకు లభిస్తున్న రక్షణలు, హక్కులు, ప్రయోజనాలు బేద బుడగ జంగం కులానికి కూడా అందుబాటులోకి వస్తాయన్న ఆశాభావం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు లక్ష్మీనారాయణ 16వ వర్ధంతి



నేటి శుభోదయ దినపత్రిక కల్లూరు ప్రతినిధి పాలకుర్తి. అక్టోబర్ 14.: కల్లూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు లక్ష్మీనారాయణ 16వ వర్ధంతి పార్టీ మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు మాదిరి రమేష్ మాట్లాడుతూ ప్రతి మనిషి పుట్టక మరణం సహజమని ఈ మధ్యకాలంలో వారు ప్రజల కోసం చేసిన మంచి పనులే జీవితాంతం గుర్తుంచుకునేలా చేస్తాయని ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం తను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి తన్నీరు లక్ష్మీనారాయణ అని ఈ సందర్భంగా వారు గుర్తు




చేశారు ప్రతి ఒక్కరూ ఈ సమాజం కోసం పేదల కోసం రైతులు కార్మికుల కోసం వారి హక్కుల కోసం పనిచేయాలని అలా పనిచేసిన వ్యక్తి తన్నీరు లక్ష్మీనారాయణ అని కొనియాడారు ఈ సందర్భంగా తన్నీరు లక్ష్మీనారాయణ చిత్రపటానికి అన్నం వెంకటేశ్వరరావు వరకు సభ్యులు మాదిరేని రమేష్ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మెరుగు సత్యనారాయణ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణా జిల్లా రావు పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు పార్టీ నాయకులు పులి కృష్ణయ్య చమట విశ్వనాథం మంగమ్మ ముప్పారపు లక్ష్మణరావు నాయుడు చంద్రావు సామినేని వీరభద్రం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గావాయ్ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి



విజయవాడ, అక్టోబర్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గావాయి పై దాడి చేసిన రాకేష్ కిషోర్



ని అరెస్ట్ చేయాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గం ఎం. ఆర్. పి. ఎస్., ఎం. పి. ఎస్ నాయకులు పద్మశ్రీ మందా కృష్ణ మాది పిలుపుమేరకు మంగళవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని రాఘవయ్య పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జరిగినటువంటి భారీ నిరసన ర్యాలీలో జగ్గయ్యపేట నియోజకవర్గం నాయకులు నల్ల జెండాలతో పాల్గొని




భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని నిరసనలు తెలియజేసి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా కి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం ఎం. ఎస్. పి.ఇంచార్జ్ మాతంగి దావీదు మాదిగ, జగ్గయ్యపేట నియోజకవర్గం ఎం. ఆర్. పి. ఎస్. ఇన్చార్జి చింతిరాల గోపి మాదిగ, జిల్లపెల్లి రాంబాబు,మాతంగి కిశోర్,కారుపాటి రమేష్,మాడుగుల జాన్సన్,గొర్రెపాటి రాముడు,కారుపాటి చందర్రావు,యంద్రాతి ప్రకాశరావు,కొప్పుల ఏసు బాబు,కారుపాటి గనిబాబు,పెసరమిల్లి రాంబాబు,మాతంగి సిద్దు,మాతంగి కోటయ్య,వేమవరపు స్వామి,చిలక సురేష్,మాతంగి వాసు,మాతంగి ప్రవీణ్,వేల్పుల వెంకట్రావు,మాతంగి రాజేష్,నుకపోగు ముక్కంటి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గుడి భూ వివాదం పరిష్కారం

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి అక్టోబర్ 14:: మంచాల మండలం మంచాల గ్రామంలోకుర్మకులస్తులకు చెందిన బీరప్పగుడి నిర్మాణం భూవివాదం చిక్కుకొని పది సంవత్సరాలు అవుతుంది బీరప్పగుడి భూవివాదం పరిష్కారంకోసం మంచాల కురుమ సంఘంపెద్దలు మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ, నరేందర్,రెడ్డి ఆధ్వర్యంలోఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివాసానికి వెళ్లిడిసి బిచైర్మన్, కొత్తకురు మసత్తయ్య కాంగ్రెస్,పార్టీ, సీనియర్, నాయకుడు కొత్తకురుమశివకుమార్, మంగమ్మ ఇబ్రహీంపట్నం మాజీజెడ్పిటిసిపొట్టిఐలయ్యాలుఎమ్మెల్యేమల్, రెడ్డి రంగారెడ్డి.నికలిసిమంచాల బీరప్ప గుడి భూవివాదం గురించి ఎమ్మెల్యేకువివరించారు వెంటనే స్పంచిన ఎమ్మెల్యే రంగారెడ్డిఎవరైతే బీరప్పగుడి వివాదంలో అడ్డుగాఉన్నారో వారితో మాట్లాడి బీరప్ప గుడి భూవివాదంపరిష్కారం చేశారు, ఈ సందర్భంగా మంచాల గ్రామం కురుమ కులస్తులుమాట్లాడుతూ గత పది ఏళ్ల నుండిపరిష్కారం కానీబీరప్పగుడిభూవివాదంపరిష్కారం చేసినందుకు మంచాల కురుమ సంఘం పెద్దలు కులస్తులు ఎమ్మెల్యే మల్,రెడ్డిరంగారెడ్డికిప్రత్యేకధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీరప్ప గుడి నిర్మాణానికి భూదానం చేసిన భూదాతలు కోడిగంటిరాంరెడ్డి కోడిగంటి కరుణాకర్ రెడ్డిబీరప్పగుడి ఆలయ కమిటీ సభ్యులు కురుమ సంఘంపెద్దలుతదితరులుపాల్గొన్నారు.

## ఒకేషనల్ ఎడ్యుకేషన్ కేంద్రం తనిఖీ!..

### జి.సి.డి.వో!కవిత!..



వి.ఆర్.పురం అక్టోబర్14(నేటి శుభోదయ ప్రతినిధి):ఎడ్యుకేషన్, ఒకేషనల్, విద్యా ప్రాముఖ్యత, తదితర అంశాలపై, పాఠశాలలు సందర్శించి



తనిఖీలునిర్వహించామనిజి.సి.డి.వో, కవిత, చెప్పారు. మంగళ వారంఅల్లూరి సీతారామరాజు జిల్లా, వరరామచంద్రాపురం, మండలం, జడ్పీ. హెచ్.ఎస్, పాఠశాలను సందర్శించి ఒకేషనల్, ఎడ్యుకేషన్ కు సంబందించిన వాటి వివరాలు నిర్వాహణ, తెలుసు కున్నామన్నారు . ఆటోమొబైల్,ఎలక్ట్రానిక్ లాబ్స్, పరిశీలించారు. విద్యార్థులకు,ట్రైనర్ లకు సూచనలు ఇచ్చారు మరియు పిల్లలకు ఒకేషనల్ విద్య ప్రాముఖ్యత గురించివివరించారు. దసరా సెలవులలో జరిగిన ఇంటర్న్షిప్ గురించి చర్చించారు.ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుల అజయ్ కుమార్,పాఠశాల సిబ్బంది,ఒకేషనల్ టీచర్స్,నవీన్, వెంకట కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

### పాఠశాలలు,ఏటీసీ కేంద్రాలలో సదుపాయాల పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: అక్టోబర్ 14 (నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా సిరికొండ,భీంగల్,కమ్మర్పల్లి మండలాల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను సందర్శించి,వసతి సదుపాయాలను పరిశీలించారు. సిరికొండ మండలం చిమన్ పల్లి గ్రామంలో కొనసాతున్న జ్యోతిబాపూలే



గురుకులపాఠశాలనుతనిఖీచేసిన కలెక్టర్,తరగతి గదులు, డార్మెటరీ,కిచెన్,టాయిలెట్స్ లను పరిశీలించారు.సరైన వసతులు లేకుండా కిచెన్,టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వహణ తీరును చక్కదిద్దాలని,విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అదే ప్రాంగణంలో కొనసాగుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి,అవసరమైన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు



ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడినమధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. అనంతరం కమ్మర్పల్లి మండలం బషీరాబాద్,భీంగల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలకు అనుసంధానంగా నూతనంగా నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లను కలెక్టర్ సందర్శించారు.ఈ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.భీంగల్ ఏ.టీ.సీ కేంద్రం తుది దశ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించాలని,ఆయా కోర్సులలో పూర్తి స్థాయిలో అభ్యర్థులు ప్రవేశాలు పొందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## ఓట్ చోర్ సంతకాల సేకరణ సమతా ప్రకాష్

### ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ విజయవంతం




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14): -మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ మహేశ్వరం నియోజకవర్గం అత్యధికంగా సంతకాల సేకరణ జరిగింది. సామాజిక న్యాయం కోసం ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు జ్యోతి భీమ్ భరత్ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే ఓట్ చోరీ కి వ్యతిరేక పోరాటానికి మద్దతుగా ప్రతి గ్రామంలో 100 సంతకాలు సేకరించామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ రాష్ట్రంలోనే మన జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని తెలుపుతూ మహేశ్వరం కాన్స్టెన్సీ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 10 వేల పైచిలుకు సంతకాల సేకరణ జరిగినట్టు తెలిపారు సంతకాల సేకరణ యొక్క లిస్టును ఈరోజు గాంధీభవన్లో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి బింబారత్ కి అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షురాలు అమృత నాయుడు మీర్పేట్ అధ్యక్షురాలు పద్మశ్రీ కందుకూరు మండల అధ్యక్షురాలు కవితా రెడ్డి సుశీల ప్రభావతి రవళి సంగీత అరుణ రమాదేవి రజిత నాయకులు మొదలు కార్యకర్తలు పాల్గొన్నారు

# విశ్వవిద్యాలయ అభివృద్ధి అందరి బాధ్యత

## కేయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కే ప్రతాపరెడ్డి





ఖమ్మం,నేటి శుభోదయ ::: విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పుడే అగ్రగామిగా నిలుస్తామని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో కలియతిరిగి కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, తరగతి గదులు విద్యార్థుల బోధన తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అధ్యాపకులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే వారు భవిష్యత్తులో సమాజంలో రాణించి గుర్తింపు సాధిస్తారని ఫలితంగా విశ్వవిద్యాలయానికి మరింత గుర్తింపు తో పాటు అగ్రగామిగా నిలుస్తామని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సమస్యలతో పాటు సిబ్బంది, విద్యార్థుల వివరాలను ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని హంగులతో కూడిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ తో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, సూపరిండెంట్ శ్రీనివాస్, పర్సనల్ అసిస్టెంట్ రవి, లైబ్రరీయన్ కె వెంకట నరసయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.





# మంథని క్యాంప్ కార్యాలయంలో ఆర్ అండ్ బి రెవెన్యూ అధికారులతో రివ్యూ సమావేశం

## ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని, అక్టోబర్-14, నేటిశుభోదయ: మంథని పట్టణంలోని మంథని గోదావరి బ్రిడ్జి పనులను, శ్రీపాద రింగ్ రోడ్డు పనులను సంబంధించి ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులను, కంపెనీ ప్రతినిధులను మంత్రి క్యాంప్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి. గోదావరి బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, శ్రీపాద రింగ్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలని అధికారులను, బ్రిడ్జ్ ,రోడ్డు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. 4.50 కోట్లతో మంజూరైన ఆర్ అండ్ బి అతిథిగృహానికి స్థల సేకరణ చేయాలని, వెంటనే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మంథని మున్సిపాలిటీలో 10 కోట్ల తో మంజూరైన అన్ని కులాలకు సంబంధించిన కమ్యూనిటీ హాల్స్ కు స్థలం లేని వాటికి వెంటనే ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి వారికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పనులు చేసుకోవడానికి అందజేయాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. మంథనిలో హమాలీ సంఘం ఆటో నడుపుకుని ఆటో కార్మికులకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వారికి ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా ఖాళీ స్థలాలను గుర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ, రెవెన్యూ డివిజన్ అధికారి, ఎమ్మార్వో, జేఇ, కంపెనీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు ప్రతిభ పురష్కారాలు

## పతకాలు సాధించిన అధికారులను అభినందించిన సీపీ



ఖమ్మం క్రైం, నేటి శుభోదయం: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 24 - 25 ఏడాదికి ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు. మహోన్నత సేవ పతకం (01), ఉత్తమ సేవ పతకం (05), సేవ పతకం (64), ఉత్కృష్ట పతకాలు (12) సాధించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 82 మందికి పతకాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సి పి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.




# రోడ్డు సౌకర్యం కల్పించాలంటూ పాపిరెడ్డి నగర్ వాసులు ఆందోళన..

## కాలనీ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్‌లో రోడ్డు సౌకర్యం కల్పించా లంటూ పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు కాలనీలోని 1827వ నంబర్ ప్లాట్ ఎదుట నిర్వహించిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో కాలనీవాసు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ..పాపిరెడ్డి నగర్‌లో ప్రస్తుతం 50 నుండి 60 వేలమంది ప్రజలు నివసిస్తున్నారు. మౌలిక వసతులలో ముఖ్యమైన రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల వాహనదారులు, విద్యార్థులు, స్కూల్ బస్సులు, అంబులెన్సులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 1827వ నంబర్ ప్లాట్ యజమానులు రోడ్డును కబ్జా చేసుకొని ప్రహరీగోడ నిర్మించడం వల్ల రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని 2020 నుంచే పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదు అని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు సమస్యను తూతూ మంత్రంగా చూసి వాయిదా వేస్తున్నారని విమర్శించిన ఆయన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మా ఆవేదనను అర్థం చేసుకొని కబ్జా ప్రహరీగోడను తొలగించి రోడ్డు సౌకర్యం కల్పించాలి అని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి రెడ్డి, బసవరాజు, కుమార్, శ్రీనివాస్, స్థానిక మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కన్నుల పండువగా శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణం

## వేలాది భక్తులు హాజరైన మహోత్సవం – సందడిగా మారిన అన్నదానం

శామీర్‌పేట, అక్టోబర్ 14 (నేటి శుభోదయ): శామీర్‌పేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారి 8వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంలో నిర్వహించిన శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది.



గౌడ సంఘం ఆధ్వర్యంలో, యాష్కి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం అమ్మవారికి ఘటం తీసుకువెళ్లడం తో ప్రారంభమైన కార్యక్రమం, అనంతరం వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల కోలాహలంతో నిండిపోయింది. భక్తులు అమ్మవారికి సూర్య బోనం సమర్పిస్తూ తమ తమ మొక్కులు తీర్చుకున్నారు.



### ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల రాక

ఈ సందర్భంగా ఆలయానికి జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, వివిధ పార్టీల నేతలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో పాటు రాజకీయ, సామాజిక నాయకుల హాజరుతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.



### పెద్ద ఎత్తున అన్నదానం

వేడుకల్లో భాగంగా యాష్కి కుటుంబ సభ్యులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. వందలాది గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానంతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

### భక్తుల రద్దీ

ఉత్సవం సందర్భంగా ఆలయానికి దూరదూరాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటూ, కళ్యాణోత్సవం మహిమను ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడాయి.

# ధాన్యం సేకరణలో అక్రమాలు జరగకూడదు

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్ళు చేయాలి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 14: మంగళవారం జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి నుండి కొనుగోలు కేంద్రాల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, మిల్లర్స్, సివిల్ సప్లయ్ అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే కఠిన



చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో 34 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాదాపు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని, జిల్లాలో 6 లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. అధికారులు, ధాన్యం సేకరణ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అన్ని శాఖలతో పరస్పర సమన్వయం పెంపొందించుకుని వరి ధాన్యం కొనుగోళ్ళు సజావుగా జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి తప్పనిసరిగా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేస్తూ, ఆ కేంద్రంలోనే ధాన్యం కోనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ తాగునీరు, తగిన నీడ వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పచ్చి ధాన్యం కోయకుండా రైతులను, హార్వేస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంట వెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు వంటివి సరిపడా అందుబాటులో ఉండాలన్నారు. క్రాప్ బుకింగ్, ధాన్యం సేకరణ వివరాలను వెంట వెంటనే నమోదు చేస్తూ, రిజిస్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ట్రక్ షీట్లలో అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తున్నామని, అయితే గన్నీ బస్తాల పంపిణీ ఇష్టారీతిన కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ధాన్యం తరలించిన రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు




చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సదస్సులో డీఎస్ఓ వనజాత, సివిల్ సప్లైస్ డీ.ఎం హరీష్, డీసీఓ సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉష, వ్యవసాయ శాఖ అధికారులు, మిల్లర్స్, కొనుగోలు కేంద్రాల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు ప్రతిభ పురష్కారాలు..

## పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



వైరా అక్టోబర్ 14 నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో వైరా ఏసీపీ కార్యాలయంలో రైటర్ గా విధులు నిర్వార్తిస్తున్న షేక్ బాబుజానీ కి పోలీస్ సేవ పథకం సాధించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా షేక్ బాబుజాని కి పోలీస్ సేవ పథకం అందజేసినారు. ఈ పథకం క్రింద ఇరవై వేల రూపాయలు నగదు, కాంశ్య పథకం అందజేసిన అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇట్టి పోలీస్ సేవ పథకం లభించినందుకు శ్రీ ఏ. రఘు, ఏసీపీ కల్లూరు ఇంచార్జ్ వైరా డివిజన్, వైరా డివిజన్ సి ఐ లు ఎస్ ఐ లు, సిబ్బంది మరియు ఏసీపీ వైరా కార్యాలయ సి. సి ఎన్. అప్పా రావు, ఏ యస్. ఐ. సి హెచ్. నాగేశ్వర రావు, బి.చిన్న రమేష్ మరియు ఇతర సిబ్బంది అభినందనలు తెలియపరిచినారు.

# మంథని మండలం లో పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని రూరల్, అక్టోబర్-14, నేటిశుభోదయ: మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో నాంపల్లి లాస్మయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బైరోజు జయలక్ష్మిని పరామర్శించారు. కాసు అజయ్ ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధర్మారం (గద్దలపల్లి) గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల లింగయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లింగం రాజమల్లు, అక్కపాక గణేష్, తోటపెల్లి కొమురమ్మ లు ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.



# రోడ్డునపడ్డ దళిత కుటుంబం!..

## న్యాయానికి అన్యాయానికి మధ్య పోరాటం!..

## దళిత కుటుంబం పై ఇంత కక్షసాధింపా?..



వి.ఆర్.పురం,అక్టోబర్14(నేటి శుభోదయ ప్రతినిధి): నోటీసులు ఇవ్వకుండా?ఎలాకూల్చేరో అధికారులు చెప్పండి..? డ్రైనేజీ అడ్డువున్నదని నెపంతో తన దుకాణం తనకు నోటీసులు కూడ ఇవ్వకుండా,కూల్చివేసిన అధికారులకు అక్కడ డ్రైనేజీలో పడవేసిన కొట్టుఅవశేషాలు అక్కడే కాల్వలో నుండి ఎందుకు తీయలేదని బాధితులు అధికారులను ప్రశ్నించారు..డ్రైనేజీ పూర్తిగాలేని కాల్వ గురించి చిన్న వ్యాపారం చేసుకున్న తమ దుకాణం అక్రమంగా కూల్చివేసిన వారికి మండలంలో డ్రైనేజీ మీద వున్నా దుకాణాలు ఎక్కడ కనపడలేదాని ప్రశ్నించారు?గొప్ప చదువులు చదువుకొని ప్రజలకు సేవకులుగా ఉద్యోగాలుచేస్తున్నా అధికారులుచిన్న దుకాణం కూల్చివేతలో నిబంధనలు పాటించనివారు మండలంలో వున్నా ఏదుకాణంకూడ డ్రైనేజీ మీద లేకుండా ఉన్నాయా..తమ మీదకక్షతో కొందరు వత్తిడికి అధికారులు వారికి అనుకూలంగా ఈచర్యలు చేయడం శోచనీయమని ఈవిషయంపై బుధవారం జిల్లా! కలెక్టర్ కి అధికారులపై పిర్యాదు చేస్తానని ఆ కుటుంబం ఒక పత్రిక ప్రకటన తెలిపారు.మాకుటుంబసభ్యులు మొత్తం ఆసుపత్రిల ఉంటే ఎవరికీ తెలపకుండా అధికారులు వచ్చి కావాలనే కక్షతో కొందరు అధికారులతో కుమ్మక్కై తమ దుకాణం తొలగించడానికి పూనుకున్నారని, డ్రైనేజీ మీద అడ్డుఉన్న దుకాణం తొలగించి షాపును వెనక్కి జరిపినా! మళ్లీ దుకాణం ఎందుకు కూల్చివేసారో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈసంఘటనలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిపై జిల్లా కలెక్టర్కి జిల్లా ఎస్.పి.కి పిర్యాదు చేస్తున్నానని,అక్కడ తమకు న్యాయం జరగక పోతే న్యాయస్థానంకు వెళతామని ఆ దళిత కుటుంబ పత్రిక ప్రకటన చేశారు.



# వికలాంగుడికి అండగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓ వృద్ధ వికలాంగుడు తన ఇబ్బందులను వివరించేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చాడు.ఈ సందర్భంగా మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ని కలిసి సహాయం కోరాడు.వికలాంగుడి పరిస్థితి తెలుసుకున్న సబితా ఇంద్రారెడ్డి వెంటనే స్పందించి, వారం రోజుల్లో బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనం అందజేస్తాను అని హామీ ఇచ్చారు.అలాగే మీకు,మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,మాజీ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ పక్కనే గుంతల రోడ్లు.. కోళ్లపడకల్ ప్రజలకు ఇబ్బందులు

### సిద్ధాపూర్ రహదారి గుంతలతో ప్రమాదకరం

### గ్రామ కార్యదర్శుల పై పని భారం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కోళ్లపడకల్ గ్రామంలో సర్పంచులు లేకపోవడంతో,అభివృద్ధి పనులు ఆగిపోయి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఫ్యూచర్ సిటీకి పక్కన ఉన్న ఈ కోళ్లపడకల్ గ్రామంలో కనీస రోడ్లు కూడా లేవు.ముఖ్యంగా 9,10వ వార్డులో ఈదమ్మ%-%పోచమ్మ గుడి వైపు వెళ్లే రోడ్డులో గుంతలు,నీరు,బురద తో ప్రమాదకర స్థితి ఏర్పడింది,ఇంటిదగ్గర నుంచి పొలానికి,బజార్ కి వెళ్లాలంటే పాదచారులకు ఇబ్బంది తలెత్తుతోంది. అలాగే గ్రామం నుంచి సిద్ధాపూర్ వైపు రోడ్డు గుంతలతో నిండిపోయింది,దీనికి కారణం కంకర్ మిషన్ మరియు ఇటుకల లారీలు, మట్టి-ఇసుక తరలించే వాహనాలు, పరిమితికి మించిన లోడు మరియు వేగంతో సిద్దపూర్ టు హైదరాబాద్ స్పీడుకు మించిన లారీలు వేగం, కారణంగా రోజూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# పార్టీ క్రమశిక్షణే ప్రమాణం

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకరణ

### పాలేరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు



పాలేరు, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం మంగళవారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగాయి. ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో ఉన్న అమ్మ ఫంక్షన్ హాల్లో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం మండలాల బ్లాక్ కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. పార్టీ భవిష్యత్ దిశ, క్రమశిక్షణ, నాయకత్వం అవసరాలపై నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. మధ్యాహ్నం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్లో నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మరో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్ర జినీ, పీసీసీ అబ్జర్వర్లు పాల్గొని నాయకులతో సమీక్ష జరిపారు. అభిప్రాయ సేకరణ అనంతరం పరిశీలకులు మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోద యోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు. పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ సమావేశాల్లో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసీపీ




నేటిశుభోదయ తలకొండపల్లి : వార్షిక తనిఖీలో భాగంగా తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను షాద్నగర్ ఏసీపీ ఎస్.లక్ష్మీనారాయణ మంగళవారం నాడు తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీట్స్, హిస్టరీ షీట్స్, సస్పెక్ట్స్ షీట్స్ లిస్టును తనిఖీ చేసి వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా రౌడీషీట్స్‌లో ఎవరైనా ఉంటే ప్రపోజల్స్ పంపించాలన్నారు.కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా గ్రామాలలో సీసీ కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ప్రజా పిర్యాదులో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని,నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు.సీసీఎన్‌టీఎస్ అప్లికేషన్‌లో ఎప్పటికప్పుడు డేటాను నమోదు చేయాలని,అందరు సిబ్బంది క్రమశిక్షణ,సమయ పాలన,నిబద్ధత కలిగి ఉండాలన్నారు.బాధితులపై మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు.కార్యక్రమంలో ఆమంగల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు ఎ. శ్రీకాంత్,కె.శేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుధాలతో లొంగిపోయిన మల్లోజుల వేణగోపాల్ రావు బృందం



ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: మావోయిస్టు పార్టీ చరిత్రలో సరికొత్త సంచలనం చోటుచేసుకుంది. సీపీఐ (మావోయిస్ట్) పొలిట్ బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ అలియాస్ సోను ఇవాళ మహారాష్ట్రలోని గడ్చిరోలి లో ఆయుధాలను వదిలిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోయినట్లుగా సమాచారం. ఆయనతో పాటు మరో 60 మావోయిస్టు పార్టీ సభ్యులు కూడా అస్త్ర సన్యాసం చేసినట్లుగా తెలుస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పోలీసులు, భద్రతా బలగాలు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ కగార్' ఇప్పటికే తీవ్ర రూపం దాల్చింది. వరుస ఎన్‌కౌంటర్లలో వందల కొద్దీ మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ తాము ఆయుధాలు వదిలి పెట్టేందుకు సిద్ధమని ప్రతికా ప్రకటన చేశారు. ఆయన నిర్ణయానికి ఛత్తీస్‌గఢ్‌తో సహా దేశంలోని ఇతర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని కేడర్లు కూడా మద్దతు తెలిపాయి. దీంతో ఇవాళ మల్లోజుల వేణుగోపాల్ రావు మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ఎదుట ఆయుధాలను వదిలేసి లొంగిపోయారు.

# చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బహుమతి

## సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్

### స్వచ్ఛమైన పర్యావరణాన్ని యధావిధిగా ముందు తరాలకు అందించాలి :గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్

### గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ లో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్14 (నేటి శుభోదయ): చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్పబహుమతి అని,మొక్కలు నాటి సంరక్షించుకుంటూ పర్యావరణాన్ని కాపాడుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని భారత ప్రభుత్వ సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ తెలిపారు.కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్,క్షేత్ర కార్యాలయం,నిజామాబాద్ ఆధ్వర్యంలో గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ.... భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు.




పర్యావరణం - ప్రగతిని సమన్వయం చేసుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుందని,ఈ దిశగా విద్యార్థులంతా అమ్మ పేరిట ఒక మొక్క స్ఫూర్తిని వ్యాప్తి చేయటంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కులు నాటడమే కాకుండా,ఆ చాయా చిత్రాన్ని తీసుకుని #Plant4Mother హ్యాష్ ట్యాగ్ లను వినియోగించి సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని సూచించారు.

### స్వచ్ఛమైన పర్యావరణాన్ని యధావిధిగా ముందు తరాలకు అందించాలి : గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్

స్వచ్ఛమైన పర్యావరణాన్ని యధావిధిగా ముందు తరాలకు అందించాలని గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి అన్నారు.ప్రకృతిని ప్రేమించడం,ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందన్నారు.మన పూర్వీకులు అందించిన స్వచ్ఛమైన గాలి,నీరు,నేలను యధావిధిగా ముందు తరాలకు అందించడం తమ బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలి.పరిశుభ్రత,పచ్చదనంతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు పునరంకితం కావాలన్నారు. కార్యక్రమంలో ఎన్ సిసి ఆఫీసర్ డాక్టర్ ఎం రామస్వామి,సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ రసిద్,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో థింక్-పేర్- షేర్ విధానం ...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




మంథని/పెద్దపల్లి, అక్టోబర్-14 (నేటి శుభోదయ) : థింక్-పేర్- షేర్ విధానం పై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయులకు థింక్-పేర్- షేర్ విధానం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే




పిల్లలో మౌనంగా ఉండేవాళ్ళు, ఇన్ యాక్టివ్ గా ఉండే విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేస్తూ మంచి బోధన అందించేందుకు థింక్- పేర్- షేర్ విధానం అమలకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. థింక్-పేర్- షేర్ విధానం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడానికి ముందు ఉపాధ్యాయులు దీనిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వారికి ఉన్న ప్రతి అనుమానాలను శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. థింక్-పేర్- షేర్ విధానం వల్ల మౌనంగా ఇన్ ఆక్టివ్ గా ఉండే విద్యార్థులు ఎక్కువ మాట్లాడే వాళ్ళు అందరికీ సమానంగా మాట్లాడే అవకాశం కలిగిస్తుందని అన్నారు. బోధనలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు క్రమంగా మెరుగవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ లెవెల్ 1 లో చింతల బ్రాంచ్ విద్యార్థుల ప్రభంజనం

### విద్యార్థులు చదువులో రాణించాలి - ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి.






హైదరాబాద్, నేటి శుభోదయ అక్టోబర్ 14 :: శ్రీచైతన్య స్కూల్ జాతీయ స్థాయిలో నిర్వహించిన క్యాట్ లెవెల్ 1 ఎగ్జామ్ లో శ్రీ చైతన్య స్కూల్ చింతల్ బ్రాంచ్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువులో రాణించాలని, విద్యుత్ తోనే ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. మాట్- 20, పాట్- 7, చాట్-21 మంది లెవెల్ 2 కు అర్హత సాధించారని శ్వేతా రెడ్డి తెలిపారు. లెవెల్ 2 కు అర్హత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి ,ఏ.జీ.ఎం శివరామకృష్ణ ,ఆర్. ఐ పద్మజ, అకాడమిక్ కోఆర్డినేటర్స్ మురళీకృష్ణ మరియు వెంకట శివ ,పాఠశాల డీన్ సైదులు, సి ఇంచార్జ్ అంజలీదేవి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## మావోయిస్టుల డంపును స్వాధీనం చేసుకున్న పోలీసులు




ఖమ్మం, చింతూరు, (నేటి శుభోదయ) : చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాండపాల గ్రామ అడవుల్లో 206 కోబ్రా దళాలు, కేంద్ర రిజర్వ్‌డ్ పోలీసులు229,153,196 బెటాలియన్లు సంయుక్తంగా మావోయిస్టుల భారీ డంపును కనుగొన్నారు. భూమిలో దాచిన ఈ డంపులో 51 బి జి ఎల్,అల్యూమినియం వైర్ బండిల్స్ 100,ఐ ఈ డి ప్రెషర్ బాంబులు ఐదు, 50 స్టీల్ పైపులు, పెద్ద సంఖ్యలోవిద్యుత్ వైర్లు, 20 ఇనుప షీట్లు, ప్లేట్ లు, పేలుడు సామాగ్రి భారీ సంఖ్యలో స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన అనంతరం ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# ఆశ నోడల్ సూపర్వైజర్ ల సమీక్ష సమావేశం

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ



మంథని/పెద్దపల్లి, అక్టోబర్-14 (నేటి శుభోదయ) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ ,ఆశ నోడల్ సూపర్వైజర్ ల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతా ఆరోగ్య , పోషణ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీలను గర్భధారణ అయిన మొదటి మూడు నెలల్లోనే నమోదు చేయాలి అని, వీరికి అన్ని అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్దేశిత సమయాల్లో పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రసూతి సేవల కోసం ప్రభుత్వ హాస్పిటల్‌ను ప్రాధాన్యత ఇచ్చుటకు ప్రభుత్వ ఆసుపత్రుల లో లభించే ఉచిత సేవలు అయిన టిఫ్ఫా స్కాన్, రక్త పరీక్షలు , స్పెషల్ రూమ్స్ సౌకర్యం 24 గంటల డాక్టర్స్ పర్యవేక్షణ, ప్రసూతి శిక్షణ పొందిన వైద్య



సిబ్బంది గురించి తెలియ జేయాలి అని అన్నారు. గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షల నిమిత్తంగా ,ప్రసూతి కోసం 102 వాహన సేవను ఆశల ద్వారా వినియోగించుకునేల చేయాలి అని తెలిపారు. ప్రతిరోజూ జ్వరాల సర్వే నిర్వహించాలి, అనుమానిత కేసులను పట్టణ ఆరోగ్య కేంద్రాలకు పంపించి, రక్త పరీక్షలు ఉచితంగా టీ హబ్ ద్వారా చేయించవచ్చని వివరించారు.వారానికి పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారిని క్షయ వ్యాధి నిర్ధారణ కోసం తెమడ పరీక్షలు చేయించాలి. అవసరమైతే ఎక్స్ రే పరీక్షలు చేయించి తగిన చికిత్స అందించాలన్నారు. ఎన్. సీ.డి స్క్రీనింగ్ లు నిర్వహించాలి అని, రక్తపోటు, మధుమేహం గల వారికి సకాలం లో మందులు అందించాలి అని అన్నారు. రెగ్యులర్ ఫాలో అప్ చేయాలి అని అన్నారు. బుధవారం, శని వారం షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాల కార్యకార్యక్రమంలు నిర్వహించాలి అని అన్నారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, లక్ష్యాలను సాధించని సిబ్బంది వారి పనిని మెరుగు పరుచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి కేసుల కు పోషకాహార కిట్ లను అందించారు. సిపిఆర్ పై అవగాహన కల్పించారు.ఈ సమావేశం ఆశ నోడల్ సూపర్వైజర్లకు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బందికి సిపిఆర్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సిపిఆర్ చేసే విధానము ను ప్రదర్శన ద్వారా చూపించారు.ఈ సమీక్ష సమావేశంలో వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి భవానీ, జిల్లా ఆశ నోడల్ అధికారి, దయామని, సి. ఎచ్ . ఓ. ఉమా మహేష్, ఎన్ సి డి నోడల్ సూపర్వైజర్ ఎ.మధుసూదన్, ఇతర ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా నోడల్ సూపర్వైజర్ లు పాల్గొన్నారు.

# 600 క్వింటాల బియ్యం సీజ్...!



నేలకొండపల్లి, నేటి శుభోదయ : ఓ రైస్ మిల్లు లో నిల్వ ఉంచిన బియ్యం ను సివిల్ సప్లై అధికారులు సీజ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లిఎ మండలం లో ఓ రైస్ మిల్లు లో పీడీఎస్ బియ్యం ను ఉంచినట్లు సమాచారం మేరకు సివిల్ సప్లై, టాస్క్ ఫోర్స్, పోలీసులు సంయుక్త దాడులు చేశారు. ఆకస్మిక దాడిలో దాదాపు 600 క్వింటాల బియ్యం ను పీడీఎస్ గా అనుమానంతో సీజ్ చేశారు. అవి పీడీఎస్ బియ్యమా..? కాదా..? అనే .నిర్ధారణ కోసం టెక్నికల్ ల్యాబ్ కు పంపించారు. మిల్లు ను జిల్లా సివిల్-సప్లై అధికారి చందనక్కుమార్ మంగళవారం మిల్లు ను తనీఖీ చేశారు. సీజ్ చేసిన బియ్యం ను పరిశీలించారు. పట్టుబడ్డ బియ్యం ఎక్కడ నుంచి వచ్చినవి...ఎవరు తీసుకొచ్చారు. బియ్యం అక్రమార్కులు ఎవరూ అనే వివిధ కోణాలలో విచారణ చేపట్టారు. సన్న బియ్యం ను కూడ కొనుగోలు చేయటం పట్ల... లోతుగా ఆరా తీస్తున్నారు. వ్యాపారుల పై ప్రత్యేక దృష్టి సారించేలా కార్యచరణ ను రూపొందించాలని యోచిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తం లో బియ్యం దొరకటం సంచలనంగా మారింది. ల్యాబ్ రిపోర్టు మరో రెండు రోజులలో ' రావచ్చని...నివేదిక అందిన తరువాత తదుపరి చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై అధికారులు పేర్కొన్నారు. ఈ దాడులలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ నాగలక్ష్మి, నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్, టాస్క్ పోర్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక సభకు సన్నద్ధం కండి

## కురుమిద్ద జాతి రత్నానికి ఉత్తమ సేవా పురస్కారం

**ఉత్కృష్ట అవార్డుకు హోంగార్డు మూలి కృష్ణ ఎంపిక**
**డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం**
**మూలీ కృష్ణ కు పురస్కారం పట్ల సర్వత్రా హర్షం**
**కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అవార్డుతో మరింత బాధ్యతగా విధులు**



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14 ( నేటి శుభోదయ) ప్రతినిధి: సత్యం, న్యాయం, ధర్మం కనిపించే ఈ మూడు సింహాలు చట్టానికి ప్రతీకలైతే కనిపించని ఆ నాలుగో సింహమే పోలీస్ అంటారు. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు చందంగా అతి సామాన్య కుటుంబంలో పుట్టిన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కురుమిద్ద గ్రామానికి చెందిన మూలి కృష్ణ చిన్న వయసులోనే పోలీస్ హోంగార్డు వృత్తిలో చేరి శాంతి భద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించారు. వృత్తిని ఆరాధ్య దైవంగా భావించిన మూలి కృష్ణ విధుల్లో ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ద్వారా ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారం అందజేసింది. ఈ పురస్కారం మెడల్ ను తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం మూలి కృష్ణకు అందజేసి అభినందించారు. ప్రజలకు సేవలందిస్తున్న యావత్ పోలీస్ లోకానికి హోంగార్డు మూలి కృష్ణ స్వీకరించిన అవార్డు ఆదర్శం కావాలని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో విధుల్లో చాకచక్యంగా వ్యవహరించినందున ఈ పురస్కారం లభించిందని తెలిపారు.



భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ కురుమిద్ద గ్రామ ప్రజలతో పాటు, స్నేహితులు, బంధువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి వృత్తిలో ప్రతిభ కనబరుస్తూ, సుదీర్ఘ కాలంగా హోంగార్డుగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ అందరికీ కృష్ణ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వం తన వృత్తి సేవలను గుర్తించి అందించిన పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని మూలి కృష్ణ చెప్పారు. విధుల్లో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని అన్నారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం తాము ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉత్కృష్ట పథకం అందిస్తున్నందుకు పోలీస్ శాఖ ఉన్నత అధికారులకు మూలి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

## నకిలీ మద్యాన్ని అరికట్టాలంటూ కోరుకొండలో వైసీపీ భారీ నిరసన కార్యక్రమం, ఎక్సైజ్ స్టేషన్ వద్ద ధర్నా..

**శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన వైసీపీ శ్రేణులు, మహిళలు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఎ.కె): రాష్ట్రంలో భారీ ఎత్తున కొనసాగుతున్న నకిలీ మద్యం వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్ర వైసిపి సీనియర్ నాయకురాలు శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో కోరుకొండలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. వైసిపి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పర్యవేక్షణలో కోరుకొండలో ఆ పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. కోరుకొండ ఎక్సైజ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి అక్రమ కల్తీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. కాపవరం సెంటర్ నుంచి ఎక్సైజ్ స్టేషన్ వరకు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో ధర్నా అనంతరం ఎక్సైజ్ సర్కిల్





ఇన్స్పెక్టర్ శ్రీనివాస బాలాజీ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యానికి అమాయకులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు నక్క రాంబాబు, కంటే వినయ తేజ, అడపా కనకరాజు, శ్రీమతి రాజాన రమాదేవి, తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, కర్రీ నాగేశ్వరరావు, రాజానగరం పెద్ద, కొండపల్లి దుర్గారావు, చీంద్రం శ్రీహరి వర్మ, అడపా కుమార్, ఉల్లి గణనాథరావు, బొరుసు బద్రి, పసుపులేటి బుల్లియనాయుడు, తోరాటి శ్రీను, మూడు మండలాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ నగరం లో షణ్ముఖ ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభం



నేటి శుభోదయ విజయవాడ: ప్రముఖ ఫైనాన్స్ బంగారం ఆభరణాలు కొనుగోలు సంస్థ షణ్ముఖ ఫైనాన్స్, షణ్ముఖ గోల్డ్ సంస్థ నగరంలో కార్యాలయం ప్రారంభించింది. ఈ సంస్థకి హైదరాబాద్ విశాఖపట్నం ప్రాంతాల్లో బ్రాంచీలు ఉన్నాయి ఈ సంస్థ చాలా నమ్మకంతో వినియోగదారులకు



తమ సేవలు అందిస్తుంది ఎవరైనా బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకో లేకపోతే ఈ సంస్థ వారి బంగారాన్ని విడిపించి ఈరోజు ఉన్న రేటుకి కొనుగోలు చేస్తుంది ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని విజయవాడ బ్రాంచ్ హెడ్ మహేష్ కోరారు విజయవాడ గుణదల సెంటర్ నందు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమములో నిర్వాహకులు ప్రసాద్ కేదారశెట్టి పద్మావతి శిరీష విజయవాడ హెడ్ జువ్వలదిన్నె మహేష్ పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు సూచించారు. మండలం లోని చెన్నారం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఆధార్ కేంద్రం ను ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్థులు ఆధార్ కేంద్రం ను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా యంఈవో మాట్లాడారు... ఆధార్ కార్డు లేని విద్యార్థులు కొత్త కార్డు కోసం చేయించుకోవాలని సూచించారు. అదే విధంగా ఆధార్ కార్డులో తప్పులు, సవరణ లు చేసుకునే వీలు ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సౌలభ్యం కోసం ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ పాఠశాల లో విద్యార్థులు ఆధార్ కార్డు ను చేయించుకోవాలని అన్నారు కేంద్రాల పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ప్రచారం భారీ జన సమీకరణ బి.సి. రిజర్వేషన్పై దొంగాట తగదు సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత కమ్యూనిస్టుపార్టీ సి.పి.ఐ శత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న జరిగే చారిత్రక సభకు పార్టీశ్రేణులను సన్నద్ధం చేయాలని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఖమ్మం బహిరంగసభ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచి పోనున్నదని ఆయన తెలిపారు. సి.పి. ఐ జిల్లా కార్యవర్గసమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగింది. కర్నాటి భానుప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టుపార్టీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని స్వాతంత్ర ఉద్యమం సందర్భంగా సంపూర్ణ స్వాతంత్ర్యనికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టుపార్టీ మాత్రమేనన్నారు. స్వాతంత్ర్య అనంతరం భారతదేశపు నడిబొడ్డున స్వంతంత్ర రాజుగా ప్రకటించుకున్న నిజాం రాజరికాన్ని కూలదోసి రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు మహత్తర తెలంగాణ పోరాటాన్ని నిర్వహించింది కూడా కమ్యూనిస్టులేనని సాంబశివరావు తెలిపారు. స్వాతంత్ర్య అనంతరం ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం బహుముఖ పోరాటాలు నిర్వహించి పోరాట విజయాలను సాధించిందని, భూమి విలువలు గుర్తించి దున్నేవానికి భూమిదక్కాలని చారిత్రక పోరాటాలు నిర్వహించిందన్నారు. 100 పోరాట చరిత్రను, త్యాగాలను నేటి తరానికి తెలియజేసేందుకు శత వసంత సంబరాల ముగింపు వేడుకలను ఖమ్మంలో అత్యంత ఘనంగా నిర్వహించాలని సి.పి.ఐ నిర్ణయించిందన్నారు. లక్షలాది మందితో బహిరంగసభ జరుగుతుందని ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నారని సాంబశివరావు తెలిపారు. బహిరంగసభ, ప్రదర్శనకు సంబంధించి గ్రామగ్రామాన ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. బహిరంగసభను పురస్కరించుకొని సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించడంతోపాటు ప్రత్యేక కళారూపాలను రూపొందించాలని ఆయన కోరారు. పార్టీ వందేళ్ళ చరిత్ర సమకాలీన రాజకీయాలు, ఆర్థిక, సామాజిక పరిస్థితులను వివరిస్తూ ప్రచారం నిర్వహించాలన్నారు.

### బి.సి. రిజర్వేషన్లపై దొంగాట

రాష్ట్రంలో బి.సి. రిజర్వేషన్ల కొన్ని రాజకీయ పార్టీలు దొంగాట అడుతున్నాయని సాంబశివరావు ఆరోపించారు. మద్దతు ప్రకటిస్తూనే మరోపక్క రిజర్వేషన్లను అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తెలిపారు. బి.సి. రిజర్వేషన్ల అమలుకు సి.పి.ఐ కట్టుబడి ఉన్నదని బి.సి.లకు 42 శాతం అమలుకోసం జరిగే పోరాటాలకు సి.పి.ఐ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. బీజేపీ బి.సి. వ్యతిరేకిగా చరిత్రలో నిలిచి పోతుందన్నారు. 18 మాసాలుగా ఉద్యోగ విరమణ చేసిన వారికి రావల్సిన ఆర్థిక మొత్తాలను ప్రభుత్వం అందించడం లేదని తక్షణం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షనర్లు చేపట్టే ఆందోళనకు సి.పి.ఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మదౌమౌలాన, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి పాల్గొన్నారు.

# కల్తీ మద్యం గురించి వైసిపి నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది..యాగంటి..

మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్14(నేటి శుభోదయ): 2019 ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్ర రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి మోసం చేసింది వైసిపి పార్టీ అని వెల్లడించారు.. ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా వెంటనే వైసీపీ నాయకులు దేశ చరిత్ర లో ఎక్కడ లేని కల్తీ నాసిరిక మద్యాన్ని (జే )బ్రాండ్ పేరుతో రాష్ట్రం లో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా ఏరులై పారించింది గత వైసీపీ ప్రభుత్వం అని వెల్లడించారు.... (జే ) బ్రాండ్ నకిలీ మద్యం తాగి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేలమంది మరణించడం జరిగిందని మరియు లక్షలాదిమంది లివర్ పాడై కిడ్నీలు ఫెయిల్ అయి పక్షవాతాలు వచ్చి మంచాన పడ్డారని వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జంగారెడ్డిగూడెంలో ఒకేరోజు 27 మంది నాసిరిక మందు తాగి చనిపోవడం జరిగిందని కానీ దానికి కారుకులైన వైసీపీ నాయకులు మీద చిన్న కేసు కూడా నమోదు చేయలేదని వెల్లడించారు.. గ్రామాలలో కూడా కల్తీ మద్యం మరియు గంజాయి అమ్ముతున్న కూడా గత వైసీపీ ప్రభుత్వం లో ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని భారతదేశంలో ఏ రాష్ట్రంలో అయినా గంజాయి దొరికిన దాని మూలం ఆంధ్ర రాష్ట్రం వైపు చూపారు అని అన్న పూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ని గంజాయి వనం చేసింది వైసిపి పార్టీ అని వెల్లడించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్న గంజాయి పంటలను పూర్తి గా ధ్వంసం చేసి గంజాయి రహిత రాష్ట్రముగా చేసిన ఘనత మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిది అని అలాగే నకిలీ మద్యాన్ని తయారు చేసే వారిపై కేసులను నమోదు చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు..... నకిలీ మద్యంతో ఆంధ్రా మహిళల తాళి బొట్లు మాత్రమే కాదు, ఆఫ్రికాలో మహిళల ఉసురు కూడా పోసుకున్న జగన్ రెడ్డి ముఠా.. జగన్ రెడ్డి కుటుంబం నడుపుతున్న" రెడ్డీస్ గ్లోబల్ "కంపెనీ తయారు చేసిన నకిలీ మద్యం తాగి వేల మంది ఆఫ్రికన్లు చనిపోవటంతో, ఆ కంపెనీ సీజ్ చేసిన అక్కడి ప్రభుత్వం అని




### అదే దందా ఏపీలో మళ్ళీ మొదలు పెట్టబోయి దొరికేసిన జే-గ్యాంగ్ అని వెల్లడించారు..

అప్పుడు నారాసుర రక్తచరిత్ర అని - ఇప్పుడు నారావారి సారా అని జగన్ రెడ్డి జీవితమంతా తప్పుడు ప్రచారలతో తో పబ్బం గడుపుతున్నాడని జగన్ రెడ్డి తప్పులు చేయడం దాన్ని చంద్రబాబు గారి కుటుంబం మీదకు తోసేసి రాజకీయ పబ్బం గడుపుకోవడం హేలమైన చర్య అని వెల్లడించారు.. తన సొంత బాబాయ్ వివేకానంద రెడ్డిని గోరంగా చంపి తన సొంత మీడియా, సాక్షి పేపర్ లో మాత్రం నారాసుర రక్తచరిత్ర అని రాసినట్టే ఇప్పుడు జోగి రమేష్ ఆధ్వర్యంలో కల్తీ సారా తయారు చేయించి నారావారి సారా అంటూ దొంగ నాటకాలు ఆడబోయి అడ్డంగా దొరికిపోయారు జగన్ రెడ్డి అని వెల్లడించారు... వైసీపీ హయాంలోనే నకిలీ మద్యం దందా మొదల్కెంది రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో నకిలీ మద్యం వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్నారు అని దేశంలో ఎక్కడా జరగని విధంగా లిక్కర్ స్కామ్కి పాల్పడ్డారు అని డిజిటల్ పేమెంట్స్ తీసుకోకుండా వేల కోట్లు దోపిడీ చేశారు అని కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడినది వైసీపీ పార్టీ నే అని నకిలీ మద్యం దందా బయటపడిన వెంటనే సీఎం చంద్రబాబు గారూ యాక్షన్ తీసుకున్నారు అని నకిలీ మద్యంపై సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరుతూ న్నారు అని ప్రస్తుతం సిట్ విచారణ జరుగుతోంది అని ఎవ్వరినీ వదిలిపెట్టదు కూటమి ప్రభుత్వం అని యాగంటి మల్లికార్జున రావు గారూ మీడియా వారికీ వెల్లడించారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిక్క కొండలు గారు, బొట్టు కోటేశ్వరారావు,దుబ్బాకల ప్రసాద్ రావు గారు, రఫీ,స్వామి, పిన్నంశెట్టి కృష్ణ, శ్యామరాజు పురం బుజ్జి,మస్తాన్, ఈశ్వరయ్య గారు, పాల్గొన్నారు...

## హెడ్ కానిస్టేబుల్ పై దాడి చేసిన నిందితులు రిమాండ్



తిరుమలాయపాలెం అక్టోబర్ 14 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ నందు నిన్న పెళ్లి జంటపై పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పై దాడికి పాల్పడిన ఆంగోత్ వివేక్, గుగులోత్ నవీన్ - ఇద్దరిది రఘునాథపాలెం,వి.వెంకటాయ పాలెం గ్రామం భూక్యా శంకర్ - నేలకొండపల్లి మండలం మంగాపురం తండా అను ముగ్గురిని మంగళవారం పోలీస్ స్టేషన్ నందు కూసుమంచి సిఐ సంజీవ్ ,తిరుమలాయపాలెం ఎస్ఐ కూచిపూడి జగదీష్ లు కౌన్సిలింగ్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరచడం జరిగిందని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

## గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 14(నేటి శుభోదయ): గూగుల్ రాకతో రాష్ట్రం సర్వముఖాభివృద్ధి దిశగా పయనిస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.. యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఏడాది పాటు శ్రమించి, నేషనల్ పాలసీలో మార్పులు చేసి మరి 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే గూగుల్ క్లౌడ్ ను సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం ఆషామాషి విషయం కాదన్నారు. హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ రావడంతో అక్కడ సాంకేతిక అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో, అలానే గూగుల్ క్లౌడ్ ఏపీకి రావడం భవిష్యత్తులో అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారనున్నదని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతి పెద్ద ఏఐ సంస్థను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని ఆయన వివరించారు. విశాఖ వేదికగా వివిధ దేశాలకు కంప్యూటర్ డేటా పంపేందుకు బ్రాడ్ బ్రాండ్ వేగాన్ని పెంచేందుకు గూగుల్ సంస్థ సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్టు ఆయన చెప్పుకొచ్చారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి రావడంపై అందరూ ప్రశంసిస్తుంటే.., స్వాగతించాల్సిందిపోయి, గూగుల్ క్లౌడ్ సంస్థపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు ధాన్యంతో పాటు పత్తి చేతికి అందుతున్న తరుణంలో ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో బెల్లం లక్ష్మీ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు చెల్లించడంలో, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రెండు లక్షల రైతుల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయకపోవడంతో పాటు ఎకరానికి 500 రూపాయల పెండింగ్ బోనస్ ను నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకవైపు ధాన్యం మరోవైపు పత్తి పంట చేతికొస్తుండడంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, ఎరదేశి నరసింహారావు, శీలం అప్పారావు, రాసాల నవీన్, కూరపాటి ప్రసాద్, దుగ్గి నరసింహారావు, బలుసు ప్రమీల, గుత్త లక్ష్మీనరసయ్య, బి కోటేశ్వరి, వల్లంచెట్ల భాస్కరరావు, గరికపాటి మధు, పెదపాక మల్లేశ్వరరావు, గురజాల వెంకటేశ్వర్లు, గాదె వెంకటేశ్వర్లు, పొన్నం శివరాజు, దండా సైదారావు, తీగ కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలానికి ప్రధాని మోడీ రాక

**కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): భారత ప్రధాని మోడీ ఈనెల 16న శ్రీశైల పుణ్యక్షేత్రానికి రానున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ పి.వి. ఎన్ మాధవ్ ని కేశంపేట్ బిజెపి యువ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో కలిసి శాలువాతో సత్కరించారు.**



## జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో భేటీ

### భేటీలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### ఎన్నికల ప్రచార అంశాల మీద చర్చించిన నేతలు



షాద్ నగర్,అక్టోబర్ 14(నేటి శుభోదయ):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అవలంభించాల్సిన అంశాలపై జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వారి నివాసంలో బేటీ అయ్యారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ భేటీలో పలు అంశాలపై చర్చించిన నేతలు.

## బిజెపి మండల్ ఉపాధ్యక్షునిగా.. అమీర్పేట యాదగిరి ముదిరాజ

### పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన చెందిన అమీర్పేట యాదగిరి ముదిరాజ్



(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన అమీర్పేట యాదగిరి ముదిరాజ్.. బిజెపి మండల కమిటీలలో.. ఏకగ్రీవంగా మహేశ్వరం మండల వైస్ ప్రెసిడెంట్గా నియమించడం జరిగింది.. యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ బాధ్యతలు అప్ప చెప్పినందుకు గాను తప్పకుండా సేవ చేసుకునే అవకాశం ఇచ్చిన కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో.. బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని తెలియజేస్తూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో.. బిజెపి పార్టీ నుండే అధిక సంఖ్యలో అభ్యర్థులు గెలిచి.. ముందుకు వెళుతుందని.. తెలియజేస్తూ.. నాతో ఉన్న కార్యకర్తలను అభిమానులను బిజెపి నాయకులను.. ప్రతి ఒక్కరిని కలుపుకొని.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క బాధ్యతను అప్పజెప్పినందుకు మండల సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన యాదగిరి ముదిరాజ్

## బహిరంగంగా ధూమపానం చేస్తే చర్యలు తప్పవు

### - పట్టణ సీఐ రాంబాబు



బాపట్ల: నేటి శుభోదయ ది :14-10-2025: బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ రాంబాబు హెచ్చరించారు. ఈరోజు బాపట్ల పట్టణంలోని సీఐ ఆయన సిబ్బంది కలిసి రైల్వే స్టేషన్ , బస్టాండ్ పలు ప్రదేశాల్లో మంగళవారం బహిరంగంగా ధూమపానం చేస్తున్న పలువురుపై కేసుల నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ధూమపానం చేయటం ఆరోగ్యానికి హానికరం అని ధూమపానం చేయటం వల్ల మీరు వదిలే పొగ పీల్చటం వలన మీతో పాటు మీ పక్కన ఉండే వ్యక్తులకు కూడా ఇబ్బంది కలుగుతుందని వారు కూడా అనారోగ్యాలు పాల్పడే అవకాశం ఉందన్నారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో బహిరంగ మద్యపానం, ధూమపానం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## సూర్యలంక సముద్ర తీరం వద్ద పర్యాటకుల భద్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గజఈతగాళ్లకు సూచనలు చేస్తున్న బాపట్ల తహసిల్దార్ షలీమా, ఎంపీడీవో బాబురావు.



బాపట్ల: నేటి శుభోదయ :బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరం వద్ద పర్యాటకుల భద్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గజఈతగాళ్లకు సూచనలు చేస్తున్న బాపట్ల తహసిల్దార్ షలీమా, ఎంపీడీవో బాబురావు.. నిత్యం మైకులలో లోతుకు వెళ్లొద్దంటూ సూచనలు చేయడంతో పాటు నడుము లోతుకు మించి పర్యాటకులను లోపలకు పంపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెప్పపాటులో జరిగే ప్రమాదాలను నియంత్రించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పర్యాటకుల పద్ధతుపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వివరించారు. సముద్ర తీరంలో ఏ ఒక్క ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని పోలీసులు గజతగాళ్లు పర్యవేక్షణ చేయాలన్నారు. మైకులలో ప్రమాదాలపై అప్రమత్తత చేస్తూ పర్యటకుల భద్రత ధ్యేయంగా పనిచేయాలని సూచనలు చేశారు.

## ఎన్ఎస్ఎస్ పీఓ లు సమాజ సేవలో విద్యార్థులను భాగస్వాములను చేయాలి

### - కేయూ వీసీ ప్రతాప రెడ్డి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని గాయత్రి డిగ్రీ కళాశాల వేదికగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.



ప్రతాపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవ పట్ల అవగాహన పెంచడం ప్రోగ్రాం ఆఫీసర్ బాధ్యత అని గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు ఇప్పుడు ఎన్ ఎస్ ఎస్ తో పాటు మేరా యువ భారత్ అనుసంధానమైంది అన్నారు. మై భారత్ ఎన్ఎస్ఎస్ అనుసంధానం వల్ల ఎక్కువ మంది విద్యార్థులను



భాగస్వాములను చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్ఎస్ పీఓ లు అందరూ గుర్తించి ఎక్కువ మంది విద్యార్థులను సామాజిక సేవలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ లకు అభినందనలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు పెంచేందుకు యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని, ప్రతి యూనిట్ బాధ్యతగా పనిచేసి విద్యార్థులలో సామాజిక సేవ పట్ల అంకితభావంతో పనిచేయాలని తద్వారా గ్రామాలలో మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ , జిల్లా మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ , కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనంద్ బాబు , ప్రియదర్శిని డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ నవీన్ బాబు , గాయత్రీ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ కె సునీల్ కుమార్ , డైరెక్టర్ కుటుంబరావు , ఎన్ ఎస్ ఎస్ పీఓ ఎస్ జయప్రద , వివిధ కళాశాలల పీఓ లు పాల్గొన్నారు .



## సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీహాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ మ్యాప్ పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని





కలెక్టర్ చాంబర్ లో మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ భవనాల నిర్మాణ మ్యాప్ లను పరిశీలించి, ఆర్ అండ్ బీ అధికారులు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, భవనాలు, కావాల్సిన వసతుల నమూనా తయారు చేయాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు, ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. మండల కార్యాలయ సముదాయానికి అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో పొందుపర్చాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డిఇ భగవాన్, ఏఇ కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు,పోలీస్, అగ్నిమాపక, మత్స్య, రెవిన్యూ అధికారుల తో కలసి పరిశీలిస్తున్న

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమాం



నేటి శుభోదయ ఫర్ ప్రోలింగ్ తేదీ : 14.10.2025. చీరాల మండలం.బాపట్ల జిల్లా.: ఈ నెల 12 ఆదివారం సాయంత్రం చీరాల మండలం, బీచ్ ఓడరేవు సమీపంలో సముద్రం అలలకు ఐదు మంది యువత మృతి చెందిన సంఘటనకు సంబంధించి నాలుగు మృతదేహాలు దొరికిన విషయం తెలిసిందే,ఇంకా ఒక్క మృతదేహ కనిపించకపోవడం తో గత



మూడు రోజుల గా సముద్రం లో మత్స్యకారులు, గజ ఈతగాళ్ళు, అగ్నిమాపక,ఎస్ డి ఎఫ్ ఆర్ సిబ్బంది డ్రోన్స్,బోట్స్ సహాయంతో ముమ్మరంగా గాలింపు చర్యలు జరుపుతున్న సందర్భంగా మంగళవారం ఓడరేవు బీచ్ వద్ద గాలింపు చర్యలను ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు,పోలీస్, అగ్నిమాపక, మత్స్య, రెవిన్యూ అధికారుల తో కలసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ గారు.

## బాపట్ల పురపాలక సంఘ పరిధిలో రోడ్లపై ఆవుల సంచారం అధికంగా ఉండట వలన రోడ్లమీద వెళ్ళు వాహనదారులకు /పాదాచార్లకు ఆటకము మరియు ప్రాణ నష్టము/ ప్రమాదములు మరియు పారిశుద్ధ్యమునకు ఇబ్బందికరంగా ఉండటవలన



బాపట్ల పురపాలక సంఘం, 14-102025.: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో రోడ్లపై ఆవుల సంచారం అధికంగా ఉండట వలన రోడ్లమీద వెళ్ళు వాహనదారులకు /పాదాచార్లకు ఆటకము మరియు ప్రాణ నష్టము/ ప్రమాదములు మరియు పారిశుద్ధ్యమునకు ఇబ్బందికరంగా ఉండటవలన ఆవులను పట్టణ పరిధిలోని రోడ్లమీద వదల రాదని మైకు ద్వారా, కరపత్రముల ద్వారా అనేకమార్లు సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేయడమైనది. ఈ కార్యాలయము నుండి ఆవుల యజమానులకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేయుట జరిగి ఉన్నది, కానీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన పట్టణములో సంచరించు ఆవులను పట్టుకొనుట జరిగినది.అలా పట్టుకొని, సంరక్షణ లో ఉన్న ఆవులను రేపు అనగా 15-10-2025 న గోఆశ్రమమునకు తరలించబడునని తెలియజేయడమైనది. ఇట్లు, కమీషనరు, బాపట్ల పురపాలక సంఘం.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షహరాబాను ప్రమాణ స్వీకారం

### ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన షమరాబాను



యాడికి అక్టోబర్ 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ (నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): తాడపత్రి వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ గా యాడికి మండల కేంద్రానికి చెందిన జూటూరు షహరాబాను ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం షహారా బాను మాట్లాడుతూ తాడిపత్రి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా నన్ను ఎంపిక చేసిన తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డికి యాడికి మండల కూటమి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం షహారా భాను ను పూల హారాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా రైతులకు సంక్షేమం మరియు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూటూరు అబ్దుల్ రజాక్, జూటూరు ఫిరోజ్, జూటూరు అర్షద్, ఆనంద్, గంగ, రంగా, నాగార్జున నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు...



## బాపట్ల ఈపురుపాలెం, పాలెం సముద్రతీర పరిశీలన



**(నేటి శుభోదయ):** ఈపురుపాలెం, పాలెం ప్రాంతాల్లో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఆర్డిఓ గ్లోరియా, తహసిల్దార్ సలీమా సముద్రంలో కలిసే స్ట్రైట్ కట్ కాలువను పరిశీలించారు. మత్స్యకారుల అభిప్రాయాలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతినకుండా న్యాయబద్ధంగా సమస్య పరిష్కారం జరగేలా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

**(నేటి శుభోదయ):** యంగెస్ట్ స్టేట్ గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హైఎస్ట్ ఇన్వెస్ట్ మెంట్స్ స్టేట్ గా నిలుస్తుంది - బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మరోవైపు మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారు అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొన్నారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ.1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి శ్రీ నారా లోకేష్ గారి కృషి అభినందనీయమని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్ ఐను సాధించడం ఇదే తొలిసారి అని తెలిపారు. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని బాపట్ల ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర



వర్మ రాజు గారు అన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుందని,గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామం అని అన్నారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబన్ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయి అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు తెలిపారు. వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్ బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుందని అన్నారు. ఈ సబ్ సీ కేబుల్ నెట్వర్క్ ను అంతర్జాతీయ నెట్వర్కుకు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుందని దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందని అన్నారు. ఈ హబ్ లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడనున్నాయి అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు తెలియజేశారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం అని అన్నారు.

## గాలింపు చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు

**9 మర బోట్ లు, 6 ఎటివి వాహనాలతో పాండురంగాపురం నుండి చిన్నగంజాం వరకు సముద్రతీరంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాము**

**అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 8 డ్రోన్లను వినియోగిస్తున్నాము**

**100 మీటర్ల ఎత్తు నుండి 5 కిమీ దూరాన్ని నిశితంగా పరిశీలించగలిగే ప్రత్యేకమైన Tethared డ్రోన్ను సైతం వినియోగిస్తున్నాము**

**70 మంది పోలీస్ అధికారులు సిబందిని, 30 మంది మెరైన్, 20 మంది ఫైర్, 25 మంది గజ ఈతగాళ్లను బృందాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు నిర్వహిస్తున్నాము**

**జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు**







**(నేటి శుభోదయ):** బాపట్ల జిల్లా:- పోలీస్ ప్రధాన కార్యాలయం:బాపట్ల జిల్లా చీరాల వాడరేవు సముద్రతీరంలో గత ఆదివారం 5 గురు యువకులు గల్లంతైన విషాదకరమైన ఘటన విదితమే. గల్లంతైన వారిలో 4 గురు యువకులు మృతి చెందారు వారిని గుర్తించడం జరిగింది. కూచిన షారోన్ రాజు ఆచూకీ లభ్యంగా కాలేదు. అతడి ఆచూకీ కోసం జరుగుతున్న గాలింపు చర్యలను మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు స్వయంగా పరిశీలించారు. కూచిన షారోన్ రాజు ఆచూకీ కోసం సుమారు రెండు రోజులుగా పోలీస్ యంత్రాంగం ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు తెలిపారు. 70 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని, 30 మంది మెరైన్, 20 మంది ఫైర్, 25 మంది గజఈతగాళ్లను బృందాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వీరిని 9 పడవల సహాయంతో సముద్రంలో, 6 %ూాఎ% వాహనాల సహాయంతో పాండురంగాపురం నుండి చిన్నగంజాం వరకు సముద్రతీరంలో ముమ్మరంగా గాలింపు చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా అత్యంత సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 8 డ్రోన్లను వినియోగించి సముద్రతీరాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. 100 మీటర్ల ఎత్తు నుండి 5 కిలోమీటర్ల దూరంలో వున్నవారిని కూడా స్పష్టంగా గుర్తించగలిగే ప్రత్యేక %ుపీష్మృతీవ% డ్రోన్ను సైతం వినియోగిస్తున్నామన్నారు. ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. అతిత్వరలోనే కూచిన షారోన్ రాజు ఆచూకీ కనుగొంటామని ఎస్పీ గారు తెలిపారు.

## పలు వార్డుల నందు ఈరోజు ఉదయం నుండి మునిసిపల్ కమిషనర్ శ్రీ.జి.రఘునాథ రెడ్డి గారు విస్తృతంగా పర్యటన



బాపట్ల పురపాలక సంఘం, 14-10-2025.(నేటి శుభోదయ): పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈరోజు ఉదయం నుండి మునిసిపల్ కమిషనర్ శ్రీ.జి.రఘునాథ రెడ్డి గారు విస్తృతంగా పర్యటించారు. జిబిసి రోడ్డు లోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, ప్రధాన రోడ్ల వెంబడి పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ప్రధాన రోడ్ల వెంబడి ఎక్కడ కూడాను చెత్త నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. 1 వ వార్డు బేతని కాలనీ నందు పర్యటించిన ఆయన స్థానిక ప్రజలను అడిగి నీటి సరఫరా సక్రమంగా జరుగుచున్నదో లేదో, సరఫరాలో ఇబ్బందులు ఉన్నవా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.పారిశుధ్యం విషయమై ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు డోర్ టు డోర్ కలెక్షన్ చేస్తున్నారా అని అడిగారు, అలాగుననే తడి చెత్త పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తర్వాత మాత్రమే పారిశుధ్య కార్మికులకు అందించాలని ప్రజలకు సూచించారు.



పరిసరాల పరిరక్షణలో పురపాలక సంఘంతోపాటు ప్రజలు కూడాను తమ వంతు సహకారం అందించినప్పుడే సంపూర్ణ స్వచ్ఛత సాధించవచ్చు అని ప్రజలకు సూచించారు.3 వ వార్డు నందు పారిశుద్ధ్యం,నీటి సరఫరా ను కూడా ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులతో నేరుగా మాట్లాడారు, వార్డుల నందు ప్రతిరోజు చేస్తున్న కార్యక్రమాలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో అలసత్వం వహించవద్దని సూచించారు. సమయపాలన పాటించాలని అన్నారు. రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, డ్రైనేజీల పూడిక పనులను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పూడికలు తీయాలనీ ఆదేశించారు. అనంతరం రాజీవ్ గాంధీ కాలనీ,యానాది సంఘం నందు చెరువు పూడిక పనులను పరిశీలించారు. రోడ్ల వెంబడి రాకపోకలకు,పారిశుధ్యానికి ఇబ్బందిగా మారి విచ్చలవిడిగా సంచరిస్తున్న ఆవులను గత కొన్ని రోజుల క్రితం పురపాలక సంఘం వారి ద్వారా పట్టుకొని సంరక్షణలో ఉన్న ఆవులను సదరు యజమానులు ది:15-10-2025 సాయంత్రం లోపు తీసుకుని వెళ్ళనియడల రేపు గో ఆశ్రమమునకు తరలించబడునని అని కమిషనర్ గారు తెలిపారు.



అనంతరం సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన ఆహార పదార్థాల రుచి,నాణ్యతను స్వయంగా పరిశీలించారు. క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛమైన త్రాగునీరును ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈరోజు పర్యటనలో వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.ఎస్.ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్ మరియు పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీ పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో ఢిల్లీలోని ఏపీ సీఎం నివాసంలో సహచర ఎంపీ లతో కలిసి భేటీ అయిన లోకసభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

### ఖమ్మం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ నాయకులు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. దివంగత నేత మాగంటి గోపినాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి నాకు అయనతో వ్యక్తిగత సంబంధం ఉంది అయన మరణం తీరని లోటు అని తెలిపారు. ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కరోనా వచ్చి అందరు బయపడుతుంటే గోపినాథ్ అయన కార్యకర్తలతో ఖమ్మం వచ్చి కార్పొరేషన్ ఎన్నికల్లో పనిచేసి గెలుపు కొరకు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో మనం కూడా కష్టపడి పనిచేసి మాగంటి గోపినాథ్ సతీమణి సునీత ని గెలిపించి రుణం తీర్చుకోవాలని అన్నారు.



ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు విసుగుచెంది మరలా కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన దొంగ హామీలు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బందు,నిరుద్యోగ భృతి, 4వేల పింఛన్, ప్రతి మహిళకు 2500,ఆడపిల్లలకు స్కూటీలు,కల్యాణలక్ష్మితులం బంగారం ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతుందని ఈ విషయాలన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.



ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అర్జెసీ కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్,మండల అధ్యక్షులు వీరు నాయక్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,కార్పొరేటర్లు చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు,కూరాకుల వలరాజు,బుడిగం శ్రీను,పసుమర్తి రామ్మోహన్,జ్యోతి రెడ్డి,రుద్రగాని శ్రీదేవి ఉపేందర్,ముక్కాల రాజేష్, దనాల శ్రీకాంత్, సిడబ్ల్యుసి చైర్మన్ భారతి రాణి,కొల్లు పద్మ,షకీనా,శంసుద్దీన్, పల్లా రాజశేఖర్ మాజీ సర్పంచ్ హరిప్రసాద్,మెంటం రామారావు,చెరుకూరి ప్రదీప్,లక్ష్మణ్ నాయక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు లండన్ పర్యటన



లండన్, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు లండన్‌లోని యూకే పార్లమెంట్‌ను సందర్శించారు. అక్కడ, ఆయన పెద్దల సభ, సామాన్యుల సభ ఉప సభాపతులతో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లో కమిటీలు ఎలా పనిచేస్తాయి, ప్రజా ప్రతినిధుల బాధ్యతలు, ప్రభుత్వ జవాబుదారీతనం గురించి మాట్లాడారు. మన అసెంబ్లీలో సభ్యుల హాజరును ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా తీసుకునే ఆలోచన గురించి అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ టెక్నాలజీపై యూకే పార్లమెంట్





సభ్యులు ఆసక్తి చూపారు. సభకు రాని సభ్యులను వచ్చే ఎన్నికలలో ప్రజలే శిక్షిస్తారని యూకే ఉప సభాపతి ఒకరు వ్యాఖ్యానించారు. ?స్పీకర్ అయ్యన్నపాత్రుడు యూకే ఉప సభాపతులను ఆంధ్రప్రదేశ్‌కు ఆహ్వానించి, వారికి మంగళగిరి శాలువా, ఏటికొప్పాక కొయ్యబొమ్మలను బహుమతిగా ఇచ్చారు.

# పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు

### డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
### బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం

ఖమ్మం, నేటి శుభోదయ ::: బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం మంగళవారం



హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంపై, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ



సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం క్రింద ప్రైవేటు పాఠశాల యజమానులు వారి పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని, విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం, విద్యార్థులను బయటకు పంపడం వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యజమానులతో సమావేశమై పిల్లలను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. విద్యారంగంపై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, బకాయిల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ క్రింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే



ఫీజులను దృష్టిలో ఉంచుకొని పిల్లలను ఇబ్బంది పెట్టకూడదనే నిబంధన ఉంటుందని అన్నారు. పిల్లలను బయటకు పంపడంపై తీవ్రంగా పరిగణించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా హక్కు



చట్టం నిబంధనలను కలెక్టర్ లు పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ పిల్లలను అవసరమైతే మరో బెస్ట్ అవైలబుల్ స్కూలుకు వెంటనే బదిలీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీక్ష లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దసరా తర్వాత పిల్లల అటెండెన్స్ గమనించాలని, సంబంధిత పాఠశాల యజమానులతో చర్చించి పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ పరిపాలన అధికారి ఏ. నారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

### కుట్రలు చేయడం వైకాపా నేతలకు వెన్నతో పెట్టిన విద్య
### మాజీ మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలోనే కల్తీ మద్యం కేంద్రాల నిర్వహణ
### పేదల బియ్యం దొంగిలించిన పేర్ని నాని మద్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదం
### బీసీ మంత్రి కొల్లు రవీంద్రపై అక్రమ కేసులు పెట్టింది పేర్ని నానీనే : వీరంకి

విజయవాడ, అక్టోబరు 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): రాష్ట్రంలో అయిదేళ్లపాటు ఇష్టారాజ్యంగా మద్యం వ్యాపారం చేసి కోట్లాది రూపాయలు దొడ్డిదారిన దోచుకున్న వైకాపా నాయకులకు మద్యం గురించి మాట్లాడే అర్హత లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ %డ% డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మద్యం అంశంపై మాజీ మంత్రి గత అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వ సాగించిన మద్యం దందా, ల్యాండ్, శ్యాండ్, మైన్ దోపిడీలపై భగ్గుమన్నారు. కల్తీ మద్యం అమ్మకాలు సాగించింది వైకాపా ప్రభుత్వమేనని, జగన్ బాబాయి వివేకానందరెడ్డి మృతి వ్యవహారంపై నాడు నారాసుర రక్తచరిత్ర అని, కల్తీ మద్యంపై నేడు నారా వారి కల్తీసారా అంటూ కుట్రలు చేస్తూ, తన మానసిక పుత్రిక సాక్షిలో పిచ్చిరాతలు రాయించటం జగన్ నీచ చరిత్రకు నిదర్శనమన్నారు. వైకాపా నాయకులు నోటికి వచ్చిన వ్యాఖ్యలు చేస్తూ రోడ్లెక్కె మాట్లాడటం వైకాప నీచ సంస్కృతికి గొడ్డలిపెట్టు అని, గత చరిత్రను మరచి నోరుజారితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలోనే కల్తీ మద్యం కేంద్రాలు నడుస్తున్నాయని, కల్తీ మద్యం



తయారీదారుడు జనార్ధనరావు, జోగి రమేష్ లు చిన్ననాటి స్నేహితులని, గత నెల 24న ఆఫ్రికా వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్ధనరావును 23న జోగి రమేష్ ఎందుకు ఇంటికి పిలిపించుకున్నారో, సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకే తన మిత్రుడు జనార్ధనరావుతో జోగి రమేష్ కల్తీ మద్యం తయారీకి వెన్నుదన్నుగా నిలిచాడన్నారు. వైకాపా నాయకులు బతుకులు ప్రజలందరికీ తెలుసని, వైకాపా ప్రభుత్వ పాలనంతా అవినీతిమయమేనని, నీతి, నిజాయితీలకు పాతర వేసిన మీరు ప్రజాగ్రహానికి గురై నేరుగా ప్రజల్లో వెళ్లే ధైర్యం లేక ఏదో ఒక అంశాన్ని సాకుగా చూపి పబ్బంగడుపుకుంటారని, ముసలి కన్నీరు కార్చుతారని ఎద్దేవా చేశారు. గత అయిదేళ్లపాటు వైసిపి ప్రభుత్వం మద్యం వ్యాపారం చేసిన తీరు చూస్తే,వైకాపా హయాంలో అమ్మిన నకిలీ మద్యం తాగి సుమారు 30వేల మంది బలైపోయారని, లక్షలాది మందికి కిడ్నీలు లివర్లు పక్షవాతం వచ్చే ఇబ్బంది పడ్డారని అన్నారు. నాడు మీ ఆగడాలను ప్రశ్నించిన అమయాకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి వారు ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరేపించిన పాపం మిమ్మల్ని వదిలిపెట్టదన్నారు. మద్య నిషేధం చేసి ఎన్నికలకు వస్తానని చెప్పి జగన్ కల్తీ మద్యాన్ని ప్రభుత్వం ద్వారా అమ్మకాలు చేయించిన ఘనుడని, వేలకోట్లు దోచేసుకున్నారని, ఇంతజరిగినా సిగ్గుశరం లేకుండా నాని మాట్లాడడం బాధాకరమన్నారు. నాటి వైకాపా ప్రభుత్వం తయారు చేసిన కల్తీ మద్యం తాగలేక ఏపీలోని కొంతమంది మందుబాబులు నాణ్యమైన మద్యాన్ని పక్కరాష్ట్రాల నుంచి తెచ్చుకున్న విషయాన్ని మర్చిపోతే ఎలా మాజీ మంత్రిగారూ అంటూ నిలదీశారు. వైకాపా హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు పడిన కష్టాలు వర్ణనాతీతమన్నారు. పేదల బియాన్ని ఎత్తుకెళ్లిన పేర్ని నాని వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. బీసీ నాయకుడు, మంత్రి కొల్లు రవీంద్రపై నాడు అక్రమ కేసులు పెట్టింది పేర్ని నానీనే అని అందరికీ తెలిసిందేనన్నారు. నేడు మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారని, ల్యాండ్, శ్యాండ్, మైన్ దోపిడీకి పాల్పడిన మిమ్మల్ని ప్రజలే బర్తరఫ్ చేసిన విషయాన్ని మర్చిపోతే ఎలా మాజీ మంత్రి గారు అంటూ దుమ్మెత్తిపోశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతోపాటు అనేక ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి కల్పనకు పాటుపడుతోందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మంత్రి నారా లోకేష్ డీఎస్సీ ఇచ్చారన్నారు. ఏపీకి పరిశ్రమలు రాకుండా కుట్రలు చేస్తున్నది వైకాపా నాయకులు కాదా అంటూ నిలదీశారు. బీసీ మంత్రి రవీంద్రపై నోటికి వచ్చినట్టు మ్లాడుతున్న పేర్ని నాని లాంటి నాయకులు రాజకీయాల్లో ఉండటం దారుణం, రాష్ట్రానికి శాపమని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాకతప్పదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ - డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

## టన్ను చెరుకు ధర రూ.3578

### ముధకాన్ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య.



నేలకొండపల్లి, నేటి శుభోదయ : మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు రైతులకు అన్ని సబ్సీడీలతో కలిపి టన్ను రూ.3578.35 లను ఇవ్వనున్నట్లు ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం వద్ద నున్న ఫ్యాక్టరీలో తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...ఈ ఏడాది క్రషింగ్ సీజన్ లో రైతులకు మద్దతు ధరను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీ నష్టాలలలో ఉన్నప్పటకీ రైతుల సంక్షేమం కోసం యాజమాన్యం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే రూ.210 అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఇతర రాష్ట్రాల మాధిరిగా టన్ను కు రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం ను చెరుకు పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో కోరినట్లు తెలిపారు. అదే విధంగా ఆయా మంత్రులను సమాఖ్య కలవనున్నట్లు తెలిపారు. 85 వేల మెట్రిక్ టన్నుల చెరకు ను గానుగ ఆడించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో క్రషింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు నూతన పద్ధతలు పాటించి దిగుబడి సాధించాలని కోరారు. ఫ్యాక్టరీ అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య, డిజిఎం ఫైనాన్స్ వెంకటేశ్వర్లు, డిజిఎం కేన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బంగారపు వస్తువులను తిరిగి అందజేసిన ఎస్ఐ చంద్రశేఖర్



కొయ్యలగూడెం : (నేటి శుభోదయ): మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణానికి చెందిన మువ్వ శ్రీలక్ష్మి జంగారెడ్డిగూడెం వెళుతుండగా ఆమె బంగారపు గాజులు, ఒక గొలుసు పడిపోవడంతో, సీసీ కెమెరాల ఆధారంగా పోలీస్ సిబ్బంది గుర్తించి శ్రీలక్ష్మి పోగొట్టుకున్న బంగారపు వస్తువులను ఆమెకు మంగళవారం ఎస్సై చంద్రశేఖర్ ఆయన సిబ్బందితో కలిసి అందజేశారు. పోయిన బంగారపు వస్తువులను తిరిగి తనకు వెతికి ఇచ్చిన ఎస్ ఐ చంద్రశేఖర్ కు ఆయన సిబ్బందికి శ్రీలక్ష్మి కృతజ్ఞతలు తెలిపి పోలీస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు మరణించిన రాం పుల్లయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



యాడికి అక్టోబర్ 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ. ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలంలోని భోయరెడ్డిపల్లి సమీపంలో ఉన్న ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే యాడికి మండలం చింతరాయపల్లి గ్రామా నివాసి ఎస్సి మాదిగ కులానికి చెందిన రాం పుల్లయ్య ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీలో విధులకు హాజరై విధులలో మరణించిన విషయాన్ని గ్రామస్తులు తెలియ చేయడంతో చింతరాయపల్లి గ్రామానికి వెళ్ళి రాంపుల్లయ్య భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించి తదంతరం రాంపులయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీ గ్రామ పెద్దల సమక్షంలో ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ వాళ్ళు మీకు ఏవైతే హామీలు ఇచ్చారో అవి రాంపుల్లయ్య కుటుంబానికి కల్పించకపోతే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వారియర్స్ టీం తాడిపత్రి పక్షాన రాంపుల్లయ్య కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం చేస్తామని రాం పుల్లయ్య కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగినది.ఎంపీ పుల్లయ్య మాదిగ తోపాటు యాడికి మండలం ,ఎమ్మార్పీఎస్ నాయకులు, జి నరసింహులు, మాదిగ, ఎన్ సూర్యుడు, మాదిగ,జి.కుళ్లాయప్ప మాదిగ జి.రామాంజనేయులు మాదిగ,,ఎమ్ చిన్న రాముడు మాదిగ,శేఖర్ తదితరులు నివాళులర్పించడం జరిగింది..

## ఓ అధికారిపై బండ బూతులు తిట్టిన బండ్లగూడ హరిష్ గౌడ్ ఘటన-పరిష్కారం కోసం ప్రయత్నాలు

### పూవుల పల్లి కృష్ణారెడ్డి రాజీ ప్రయత్నాలు.



రాజేంద్రనగర్,అక్టోబర్ 14 (నేటి శుభోదయ): బండ్లగూడ జగిర్ మున్సిపల్ కార్పొరేషన్ శాఖలో పనిచేస్తున్న ఓ అధికారి సకాలంలో స్పందించి పనులు చేయలేదన నిపంతో అధికార పార్టీ అండతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ అమ్మనా బూతు పురాణంతో అధికారిపై దాడి చేసిన ఘటన సంచలనం రేకెక్కించింది.అనంతరం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలో హరిష్ గౌడ్ ఘటనపై స్థానిక కాంగ్రెస్ నేత, హైదర్ షా గోట్ మాజీ సర్పంచ్ పూవుల పల్లి కృష్ణారెడ్డి స్పందించారు.పరిస్థితిని అర్థం చేసుకుని,సంబంధిత అంశాలను స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ దృష్టికి తీసుకు పోతామని తెలిపారు.దీంతో అధికారులు,హరిష్ గౌడ్ మధ్య సానుకూల పరిష్కారం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తానని తెలిపారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
బుధవారం - 15 - అక్టోబర్ - 2025

## క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ క్రింద జిల్లాలో అనుమతులు, రెన్యువల్స్ కోసం వచ్చిన దరఖాస్తులలో ఆమోదించినవి, తిరస్కరించిన, పెండింగ్ లో ఉన్న వాటిపై వైద్య అధికారులతో సమీక్షించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ఆసుపత్రులను సీజ్ చేసిన తర్వాత కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులలో సరైన ఆధారాలతో కౌంటర్ దాఖలు చేయాలని అధికారులకు తెలిపారు. కౌంటర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి, సిపి, లా అండ్ ఆర్డర్ డిసిపి అభిప్రాయం తీసుకుని పక్కాగా ఉండేలా దాఖలు చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాల కొనుగోలు నిబంధనల ప్రకారం జరగాలని, పరికరాలను నేరుగా నాణ్యతను పరిశీలించి కొనుగోలు



చేయాలని, పెద్ద యంత్రాలు కొనుగోలు ఈ ప్రొక్యూర్ మెంట్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అదనపు డీసీపీ ప్రసాదరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందునాయక్, ఐఎంఏ అధ్యక్షులు డా. రెహానా బేగం, ప్రోగ్రాం అధికారులు వెంకట రమణ, రామారావు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన పోలవరం ఎమ్మెల్యే -చిర్రి బాలరాజు



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): ఏలూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పోలవరం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే అధికారితో చర్చించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, సీనియర్ టిడిపి నాయకులు జయవరపు శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్. ఆఫీసులో కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి. అక్టోబర్ 14.: సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి పలు సమస్యలను గౌరవ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి పరిదిలో ఉన్నటువంటి వాటిని పరిష్కరించాలని కోరిన ఎమ్మెల్యే రాగమయి. అందులో భాగంగా సత్తుపల్లి నియోజవర్గంలో ధాన్యం కొనుగోలు గురించి మరియు కొనుగోలు సెంటర్లలో రైతు ఎక్కడ నష్టపోకుండా చూడవలసిన బాధ్యత అధికారుల మీద ఉంచాలని దానికి తమరు సహకారం ఉండాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది దళారుల దగ్గర ఏ ఒక్క రైతు కూడా మోసపోకుండాకాటా దగ్గర గాని రేటు దగ్గర గాని బత్తల దగ్గర గాని ఎక్కడా కూడా రైతు ఇబ్బంది పడకుండా చూడాలని అదే విధంగా అనుకోకుండా వర్షాలు పడుతున్న తరుణంలో రైతులు ధాన్యం తడవకుండా ఉండే విధంగా ముందే ప్రణాళిక బద్ధమైన చర్యలు అధికారులు తీసుకోవాలని గౌరవ కలెక్టర్ గారికి కోరడం జరిగింది.

## స్థానికులకే రేషన్ షాపులను కేటాయించాలంటూ ఆర్డీఓకు ఫిర్యాదు



రాజేంద్రనగర్,అక్టోబర్14(నేటి శుభోదయ):నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామంలోని రేషన్ షాప్ నెంబర్ 3, నెంబర్ 4 కేటాయింపు విషయంలో వివాదం చెలరేగింది.ఈ షాపులను స్థానికులకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ మాజీ కౌన్సిలర్ ఉషారాణి,స్థానిక మహిళలు లక్ష్మీ,సంతోషి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు.ప్రస్తుతం రేషన్ షాపులు నడుపుతున్న రాజు నాయక్,శ్రవణ్ నాయక్ తప్పుడు చిరునామాలు,ఆధారాలు చూపించి నార్సింగిలో నివాసం ఉంటున్నట్టుగా నటిస్తున్నారని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు.శ్రవణ్ నాయక్ ది కరీంనగర్ జిల్లా అని,రాజు నాయక్ ది మహబూబ్నగర్ జిల్లా అని వీరు స్థానికులు కాదని వారు స్పష్టం చేశారు.నార్సింగి గ్రామంలో ఎస్టీ వర్గానికి చెందిన నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్నారని,వీరు పూలు,కూరగాయలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.వీరి దయనీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,నిరుపేద స్థానికులకే ఈ రేషన్ షాపులను కేటాయించాలని ఆర్డీఓ కార్యాలయంలో వారు ఫిర్యాదు చేశారు.ఈ అంశంపై నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి,స్థానిక మహిళలు లక్ష్మీ, సంతోషి కలిసి ఆర్డీఓ కార్యాలయంలో ఏవో గిరిజ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు.తప్పుడు పత్రాలతో షాపులు నడుపుతున్నవారిపై చర్యలు తీసుకుని, స్థానిక నిరుపేదలకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

AP-20-17-049-04038925
MOTHER'S LOVE INTERNATIONAL
MLIOH
ఓల్డేజ్ హోమ్
(వృద్ధుల ఆశ్రమము)
పెనమలూరు మరియు పరిసర గ్రామ ప్రజలకు విజ్ఞప్తి
పెనమలూరులో మదర్స్ లవ్ ఇంటర్నేషనల్ ఓల్డేజ్ హోమ్ నూతనంగా ప్రారంభించబడినది.
కావున అందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకోగలరు.
- చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం
- ఇంటి తరహా భోజనం
- అన్ని సదుపాయాలు కలవు...
- ప్రతి వారం మెడికల్ చెకప్
Singamsetty Sridevi
ఓల్డేజ్ హోమ్‌కు సహాయం చేయదలచిన వారు QR కోడ్ ఉపయోగించి విరాళాలు పంపగలరు.
డోర్ నెం. 5-129/1, పెనమలూరు హైస్కూల్ ఎదురుసందులో, పెనమలూరు.
N.శ్రీదేవి, సంస్థ నిర్వాహకురాలు సెల్: 9652219416, 7287018838

## నారా లోకేష్ నిరంతర కృషితో ఏపీలో గూగుల్ ఏఐ హబ్ సంస్థ ఏర్పాటు

### తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి

### రూ.87 వేల కోట్లతో విశాఖలో ఏఐ డేటా సెంటర్

గన్నవరం, అక్టోబర్ 14 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతర కృషితో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారబోతున్నాయని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలుపుతిప్పే అతిపెద్ద ప్రాజెక్టుకు మంగళవారం న్యూఢిల్లీలో అవగాహన ఒప్పందం కుదిరింది. భారత ఏఐ శక్తిలో భాగంగా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం విశాఖపట్నంలో దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు (ఏ 1 ) కేంద్రాన్ని గూగుల్ ఏఐ హబ్" పేరుతో శ్రీకారం చుట్టింది. ఈ మేరకు



మంగళవారం మూల్పూరి సాయి కళ్యాణి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా మూల్పూరి కళ్యాణి మాట్లాడుతూ విశాఖపట్నంలో చరిత్రాత్మక గూగుల్ ఏఐ హబ్ ఒప్పందాంతో ఏపీ చరిత్రలో మరో మైలురాయిగా నిలవబోతోందని తెలిపారు. విశాఖలో పది బిలియన్ అమెరికన్ డాలర్ల (సుమారు రూ.87,250)తో గూగుల్ 1 గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు సంబంధించిన ఎంఓయుపై న్యూఢిల్లీలో సంతకాలు చేయడంతో భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడగా రికార్డు సృష్టించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్థాయిని, రాష్ట్రంలోని యువత కోసం విస్తృత స్థాయి ఏఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వం అమలు చేయడంతో టెక్నాలజీ, ఇన్నొవేషన్ రంగాల్లో మన రాష్ట్రం ప్రధాన కేంద్రంగా మారుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వ్యాపార అనుకూల విధానాలను అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ స్థాయి ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ గా అభివృద్ధి చేయడమే చంద్రబాబు గారి ప్రజాప్రభుత్వ లక్ష్యమని కళ్యాణి తెలిపారు.

## వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలో పిజి పిహెచ్ డి కోర్సులు

### పిజెటిఏయు సిడ్నీ యూనివర్సిటీతో కీలక ఒప్పందం:ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య.

రాజేంద్రనగర్,అక్టోబర్14(నేటి శుభోదయ):తెలంగాణ విద్యార్థులకు ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలో పిజి,పి హెచ్డి కోర్సులకు చదువుకునే అవకాశం కలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు.ఆస్ట్రేలియాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయం వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆయాన్ అండర్సన్ నేతృత్వంలో ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం మంగళవారం యూనివర్సిటీలో కీలక సమావేశంలో పాల్గొంది.ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఒప్పందం కుదిరింది.గత ఆరు మాసాలుగా వివిధ స్థాయిల్లో జరిగిన చర్చల అనంతరం వ్యవసాయ విద్యా పరిశోధన రంగాలలో ఒప్పందాలు కుదిరాయి.ఇందులో భాగంగా వ్యవసాయ విద్య పరిశోధన రంగాలలో వివిధ కార్యక్రమాలను సంయుక్తంగా చేపట్టేందుకు ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఇందులో మొదటిది ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం,వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ సంయుక్తంగా బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తున్నాయి.మూడు సంవత్సరాలు పిజెటిఏయు రాజేంద్రనగర్ లోనూ నాలుగో సంవత్సరం సిడ్నీ లోని వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలో చదువుకునే విధంగా డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం పై ఒప్పందం కుదిరింది.నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు పి జె టి ఏయు నుంచి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీని



పొందుతారు.తదనంతరం వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ నుంచి బీఎస్సీ వ్యవసాయ ఆహార శాస్త్రంలో డిగ్రీని పొందుతారు.విద్యార్థులు తదుపరి పీజీ,పీహెచ్డీ కోర్సులను వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలో నేరుగా చేసుకొనే విధంగా ఒప్పందం కుదిరింది.ఈ విధంగా తెలంగాణ నుండి ప్రతి సంవత్సరం 25 నుంచి 30 మంది విద్యార్థులకు ఆస్ట్రేలియాలో నేరుగా చదువుకునే అవకాశం కలుగుతుందని ప్రొఫెసర్ జానయ్య తెలిపారు.ఈ సందర్భంగా వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అయాన్ అండర్సన్ మాట్లాడుతూ..భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఇప్పటికే డబ్ల్యూ.ఎస్.యుతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని తెలియజేశారు.భారతదేశంలోని వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో సంయుక్తంగా విద్య,పరిశోధనా రంగాలలో కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు.అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టే విధంగా అగ్రి రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాలపై ఒప్పందం కుదరటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ.ఎస్.యు ప్రొఫెసర్ మార్క్, డాక్టర్ నిషా రాకేష్, డాక్టర్ కోపల్ చౌబే తో పాటు, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి డీన్స్ డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ ఈశ్వరి,డాక్టర్ రమణారావు,డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,అంతర్జాతీయ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా.రాములు,రిజిస్ట్రార్ డాక్టర్.జీ.ఈ.సి.హెచ్.విద్యాసాగర్ తో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా స్థాయి ఇబ్రహీంపట్నం జోనల్ స్థాయి.

### గల్స్, బాయ్స్ వాలీబాల్ పోటీలో మొదటి స్థానం.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 14: రంగారెడ్డి అన్జిల్లా స్థాయి లో ఇబ్రహీంపట్నం జోనల్ గల్స్, బాయ్స్ మొదటి స్థానం, వాలీబాల్ 14 మొదటి స్థానం, అండర్ 17 గల్స్ వాలీ బాల్ రెండవ స్థాయి విజేతలుగా నిలిఃచారు. ఈ గేమ్స్ లో పాల్గొన్న వారు ఇబ్రహీంపట్నం జోనల్ సెక్రెటరీ బి సుశీల, పిడి రాజు, పిడి రాములయ్య, పిడి నర్సింహా, పిడి మల్లేష్, పిడి శ్రీను,పిడి యాదమ్మ, పిడి కవిత, పిడి మల్లేష్, పిఇటిలు అంజీ, వినయ్, రాజశేఖర్,శేఖర్, అస్పర్ ఉన్నీసా పిడి, ఉషా పిఇటి అందరూ విద్యార్థులు విజేత లు గా నిలుచారు.

## సత్తా చాటిన జూనియర్ బాలికలు



రాజేంద్రనగర్,అక్టోబర్14(నేటి శుభోదయ):శంషాబాద్ మండలంలో ఈ నెల 9వ తేదీన జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ గేమ్స్ పోటీల్లో అండర్ 14 జూనియర్ బాలికలు తమ సత్తా



చాటారు.ఎంపీయుపిఎస్ ముచ్చింతల్ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలవడంతో పాటు జోనల్ లెవెల్ కి ఎంపిక అయ్యారు.ఈనెల 12వ



తేదీన శివరాంపల్లి హైస్కూల్లో జరిగినటువంటి జోనల్ గేమ్ లో విద్యార్థిని శీల జిల్లాస్థాయికి ఎంపిక అయ్యిందన్నారు.వాలీబాల్ లో కార్తీక్,కోకో ఆటలో శీలా,లావణ్య,శ్రీనిధి సత్తా చాటి జోనల్ లెవెల్ కి ఎంపికయ్యారు.ముచ్చింతల్ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి కోఆర్డినేటర్ కీర్తి,ఉపాధ్యాయులు శంకర్,శేఖర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## భూముల పరిరక్షణ సమితి

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గంటీల వెంకటేష్ నియామకం.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి అక్టోబర్ 14: తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం, పోల్కంపల్లి గ్రామానికి చెందిన గంటీల వెంకటేష్ మంగళవారం నియామక మయ్యారు.ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ మాట్లాడుతూ తన నియామ కానికి సహకరించిన భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్,రాష్ట్ర అధ్యక్షులు గోదుకొండ్ల ప్రవీణ్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.




## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన సంపంగి ఆంజనేయులు కి గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలుకి విరిగిపోవడం జరిగింది. ఆంజనేయులుది నిరుపేద కుటుంబం కావటంతో కాలు సర్జరీ ఖర్చులకు దాతలకోసం చూస్తున్నారని తెలిసి గ్రామానికి చెందిన గోగు జగత్ రెడ్డి పదివేయిల రూపాయలు మరియు కౌకుంట్ల వెంకటేశ్వర్ రెడ్డి(బబ్లు) అయిదు వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఆ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కైదమ్మ కుంట చెరువును సుందరశోభితవనం గా తీర్చిదిద్దుతాము..

### ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలక్ట్ మాల్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.కైదమ్మ కుంట చెరువు కు నేటి తో దశ దిశ మారినది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగినది అని, మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయం గా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని ,చెరువు పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యం గా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. నెక్సస్ సెలక్ట్ మాల్ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినందించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని, సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని గాంధీ పేర్కొన్నారు. చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం , అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని గాంధీ తెలియచేసారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ కంచె నిర్మాణం , చెరువు యొక్క అలుగు నిర్మాణము , చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు .అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని తెలియచేసారు. అదేవిధంగా చెరువును సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని ఆయన తెలియచేసారు .చెరువు ల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలియచేసారు.చెరువు లో మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ ప్రత్యేకంగా యూ జి డీ పైప్ లైన్ నిర్మాణము చేపడుతున్నాం అని , దీని ద్వారా మురుగు నీరు మళ్లింపు ప్రక్రియ చేపట్టి చెరువు లో ఎటువంటి కలుషిత నీరు కలవకుండా స్వచ్ఛమైన సుజల మంచి నీరు చెరువులో చేరేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ,పనులు త్వరితగతిన చేపట్టి త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని గాంధీ తెలియచేసారు.చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, అక్తర్ ,సుదేశ్ సి ఎస్ ఆర్ ఐ టి సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620